ఈనాడు కృష్ణా

సోమవారం 28 ఆగస్టు 2017 16 పేజీలు



13లో

ఆత్కూరులోని స్వర్ణభారతి ట్రస్టులో ఆదివారం వైద్యశిబిరం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. వేదికపై గవర్నర్ నరసింహన్, మంత్రి కామినేని శ్రీనివాస్, ఉపసభాపతి బుద్ధప్రసాద్, కలెక్టర్ లక్ష్మీకాంతం

జిల్లాలో..

లక్ష్యం	నమోదు	మంజూరు
8,000 హెక్టార్లు	7,921 హెక్టార్లు	480 హెక్టార్లు



తప్పని నిరీక్షణ

ఆగిన సూక్ష్మనీటి సేద్యం యూనిట్ల మంజూరు

జీఎస్టీ ప్రభావంతో అన్నదాతలపై 6 శాతం భారం

ఈనాడు – అమరావతి

నీటి వృథాను అరికట్టి ప్రతి బొట్టును సద్వినియోగం చేసుకునేలా ప్రవేశపెట్టిన సూక్ష్మనీటి సేద్యం సత్ఫలితాలను ఇస్తోంది. వర్షాభావ పరిస్థితుల్లోనూ ఇది అన్నదాతలను బాగా ఆదుకుంటోంది. సాగునీటికి కటకటలాడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఈ సేద్యంపై రైతుల్లో అవగాహన కల్పిస్తోంది. భారీగా రాయితీలిచ్చి ప్రోత్సహిస్తోంది. ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం రాయితీపై యూనిట్లు అందిస్తోంది. దీంతో బాగా ఆదరణ పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో అన్నదాతల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. యూనిట్ల మంజూరు విషయానికి వచ్చేసరికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత రెండు నెలల నుంచి ఒక్కటి కూడా మంజూరు కాలేదు. జీఎస్టీ ప్రభావమే దీనికి కారణం.

జులై నుంచి వస్తు, సేవల పన్ను అమలులోకి వచ్చింది. దీంతో ఈ పరికరాల ధర నిర్ణయంలో జాప్యం జరిగింది. దీని వల్ల జులై, ఆగస్టు (మిగతా 2లో)

తిరువూరు మండలం కోకిలంపాడులో ఓ విద్యార్థి, విజయవాడకు చెందిన ఇద్దరు వ్యక్తులు, జి.కొండూరు మండలంలో ఓ చిన్నారి డెంగీ లక్షణాలతో మృతి చెందారు.

డెంగీ లక్షణాలతో కార్పొరేట్ ఆస్పత్రుల్లో మృతి చెందిన కేసులు బహిర్గతం కానివి ఎన్నో ఉన్నాయి. ప్లేట్‌లెట్లు తగ్గుతున్నాయంటూ తప్పుడు నివేదికలతో సొమ్ము చేసుకుంటున్న సంఘటనలూ ఉన్నాయి.

మైలవరం, ఇబ్రహీంపట్నం, బాపులపాడు, వీరులపాడు తదితర ప్రాంతాల్లో ఆందోళన కలిగించే స్థాయిలో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. వీటికి కలుషిత నీరు, దోమలే కారణమని అధికారులు పేర్కొంటున్నారు.

ముసురుతున్నాయ్..!

జనవరి నుంచి అధికారిక గణాంకాల ప్రకారం

నమోదైన జ్వర పీడిత కేసులు	1,80,624
మలేరియాగా నిర్ధరణ అయినవి	602
డెంగీ లక్షణాలతో ఎలీసా పరీక్షలు	19,086
డెంగీ పాజిటివ్‌గా వచ్చిన కేసులు	101



- విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు
- దోమలపై దండయాత్ర ఏదీ?
- ప్లేట్‌లెట్లు తగ్గుతున్నాయంటూ తప్పుడు నివేదికలు
- కంటి తుడుపు చర్యలకే యంత్రాంగం పరిమితం

ఏటా వర్షాకాలంలో వాతావరణ మార్పులతో జ్వరాలు ప్రబలడం అనివార్యం అవుతోంది. ముఖ్యంగా దోమ కాటు కారణంగా వైరల్ జ్వరాలు విస్తృతంగా, ఆందోళన కలిగించే స్థాయికి విస్తరించిన అనుభవాలు ఉన్నాయి. కేవలం జ్వర లక్షణాలతోనే పలువురు మృత్యువాత పడటం, అందుకు వైద్యశాఖ తమదైన నివేదికలు ఇవ్వడం కూడా తెలిసిన విషయమే. వర్షాకాలం ప్రారంభం నాటికే గత చేదు అనుభవాల నేపథ్యంలో దోమల నిర్మూలన వంటి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టకుండా చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం తీరు జిల్లావాసులకు మింగుడు పడటం లేదు.

న్యూస్‌టుడే–కలెక్టరేట్

జిల్లాపై జ్వరాలు పంజా విసురుతున్నాయి. అపారిశుద్ధ్యం, దోమలే ఇందుకు ప్రధాన కారకాలుగా నిలుస్తున్నాయి. గ్రామాలకు గ్రామాలే జ్వర పీడితుల వేదనలతో వణుకుతున్నాయి. పగలు, రాత్రి అన్న తేడా లేకుండా విజృంభిస్తున్న దోమల స్వైర విహారాన్ని నిర్మూలించే క్రమంలో ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించిన దోమలపై దండయాత్ర కనీసం ఆరంభ శూరత్వానికి కూడా నోచుకోలేదు. కంటి తుడుపు పారిశుద్ధ్య చర్యల నేపథ్యంలో జ్వర లక్షణాలతో మృతి చెందుతున్న సంఘటనలు ప్రజలను కలవరపరుస్తున్నాయి. గత రెండు నెలలుగా రోజూ జిల్లా ఆసుపత్రికి వివిధ రకాల జ్వరాలతో సగటున 50 మంది బాధితులు వస్తున్నారు. తోట్లవల్లూరు, జి.కొండూరు, నందిగామ తదితర మండలాల పరిధిలోని కొన్ని గ్రామాల్లో ఇంటింటికి జ్వర బాధితులు ఉంటున్నారు. తోట్లవల్లూరు మండల పరిధిలోని బొడ్డపాడు, పాములలంక గ్రామాల్లో జ్వరాల కారణంగా గ్రామస్థులు భయాందోళన చెందే పరిస్థితి ఏర్పడటం.. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం తెలిసిందే. ఒక్కసారిగా జ్వరాలు చుట్టిముట్టేయడాన్ని ఆసరాగా చేసుకుని పలు ప్రైవేటు ఆస్పత్రులు బాధితులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నాయి. ప్లేట్‌లెట్స్ శాతం తగ్గుతున్న కేసుల విషయంలో ఆందోళన చెందాల్సినంత అవసరం లేకపోయినా భయపెట్టి మరీ దండుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

జిల్లాలో పరిస్థితులను గమనించిన కలెక్టర్ లక్ష్మీకాంతం పారిశుద్ధ్య (మిగతా 2లో)

మురుగుకు ముసుగు

- భూగర్భ డ్రైనేజీల నిర్మాణానికి రూ.48 కోట్లు
- కిలోమీటరుకు రూ.25.13 లక్షల కేటాయింపు
- జిల్లాలో 192 కిలోమీటర్ల మేరకు ఏర్పాటు

న్యూస్‌టుడే బృందం, కృష్ణాజిల్లా

జిల్లాలో భూగర్భ మురుగు కాలువల నిర్మాణానికి ప్రభుత్వం రూ.48 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. కిలోమీటరుకు రూ.25.13 లక్షలు చొప్పున కేటాయించారు. జిల్లాలో 192 కిలోమీటర్ల మేరకు భూగర్భ కాలువలను నిర్మించనున్నారు.



వీరులపాడు మండలం పొన్నవరంలో భూగర్భ డ్రెయినేజీ

గ్రామ పంచాయతీల్లోని మురుగు కాలువల్లో నీరు పారకపోవడంతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. తీవ్ర దుర్గంధంతో ప్రజలు పడుతున్న ఇబ్బందుల పరిష్కారానికి భూగర్భ డ్రైనేజీలు ఉపయోగపడతాయని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కేంద్రమంత్రి సుజనాచౌదరి దత్తత గ్రామమైన పొన్నవరంలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనుల విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ 2019 నాటికి అన్ని పంచాయతీల్లో వీటి ఏర్పాటుపై దృష్టి సారించారు. తొలిదశలో 5 వేలకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లో ఈ పనులు చేపట్టాలని నిర్ణయించారు. తొలివిడతలో విజయవాడ అర్బన్‌లోని మూడు నియోజకవర్గాలు మినహాయించి మిగిలిన 13 నియోజకవర్గాల్లో ఒక్కో పంచాయతీని ఎంపిక చేశారు. ప్రతి పంచాయతీలో సగటున 15 కి.మీ. మేరకు భూగర్భ డ్రైనేజీల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఇందుకోసం 70 శాతం నిధులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి వ్యయం చేయనుండగా, 10 శాతం 14వ ఆర్థిక సంఘం నుంచి, మరో 20 శాతం కన్వర్జన్సీ నిధుల నుంచి వెచ్చించాలని ఉన్నతాధికారులు సూచించారు. వీటిలో ఎనిమిది పంచాయతీలకు రూ.3.75 కోట్ల వంతున, రెండింటికి రూ. 4 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయి. ఎంపికైన పంచాయతీల్లో పామర్రు నియోజకవర్గంలోని వెంటప్రగడలో అతితక్కువగా 10.55 కి.మీ. మేరకే భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి వీలున్నందున రూ.2.63 కోట్లు మాత్రమే మంజూరయ్యాయి.

ఆక్రమణలే అడ్డంకి

బంటుమిల్లి : పాత తాలూకా కేంద్రమైన బంటుమిల్లిలో డ్రైనేజి సమస్య ఎంతోకాలంగా ఉంది. కొంత మేరకు మురుగు కాలువలు ఉన్నా నిర్వహణ సక్రమంగా లేకపోవటంతో రూ. లక్షలు ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు. ప్రధానంగా మురుగు కాలువలను ఆక్రమణల సమస్య పట్టి పీడిస్తోంది. ప్రధానంగా మసీదు నుంచి దిగువకు వెళ్లే డ్రెయిన్లు పూర్తిగా ఆక్రమణకు గురికావటంతో ఈ ప్రాంతంలో సమస్య తీవ్రంగా ఉంది. ఆక్రమణలను తొలగించే సత్తా ఈ ప్రాంత నాయకులకు, అధికారులకు లేకపోవటంతో అవి క్రమంగా (మిగతా 2లో)

మురుగుకు ముసుగు

(మొదటి పేజీ తరువాయి)

పెరిగిపోతున్నాయి. ఈ దశలో రూ.3.97 కోట్లతో భూగర్భ డ్రెయినేజి నిర్మాణం చేపట్టనుండటంతో సమస్య కొంతమేరకు పరిష్కారమయ్యే అవకాశం ఉంది. అన్ని ప్రాంతాల్లోనూ ఆక్రమణలు తొలగించాల్సి ఉండటంతో ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి సహకరించాల్సిన అవసరముంది.

పంచాయతీల వారీగా మంజూరైన నిధులు

నియోజకవర్గం	గ్రామం	అంతర్గత డ్రైనేజీ (కి.మీ.లో)	ఉపాధి హామీ (రూ.లక్షల్లో)	14వ ఆర్థికసంఘం (రూ.లక్షల్లో)	కన్వర్జన్సీ (రూ.లక్షల్లో)	మొత్తం (రూ.కోట్లలో)
పెడన	బంటుమిల్లి	15.70	274.75	39.25	78.50	3.92
తిరువూరు	విస్సన్నపేట	15	262.50	37.50	75.00	3.75
మచిలీపట్నం	చిన్నాపురం	15	262.50	37.50	75.00	3.75
కైకలూరు	ఆటపాక	14.48	253.40	36.20	72.40	3.62
గన్నవరం	తేలప్రోలు	15	262.50	37.50	75.00	3.75
జగ్గయ్యపేట	పెనుగంచిప్రోలు	15	262.50	37.50	75.00	3.75
నందిగామ	ముప్పాళ్ల	15	262.50	37.50	75.00	3.75
నూజివీడు	అగిరిపల్లి	15	262.50	37.50	75.00	3.75
అవనిగడ్డ	ఘంటసాల	15	262.50	37.50	75.00	3.75
పెనమలూరు	కానూరు	15	262.50	37.50	75.00	3.75
మైలవరం	మైలవరం	15	280.00	40.00	80.00	4.00
గుడివాడ	బిళ్లపాడు	16.5	288.75	41.25	82.50	4.12
పామర్రు	వెంటప్రగడ	10.55	184.63	26.38	52.76	2.63

ఆటపాక అంతా మురుగే..

కైకలూరు : కొల్లేరు వలస పక్షుల విడిదికి పేరొందిన ఆటపాక పేరుకే మేజరు పంచాయతీ. ఏ వీధి చూసినా ముక్కు మూసుకొని వెళ్లక తప్పదు. గ్రామంలో మురుగునీటి పారుదల వ్యవస్థ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామం గుండా పామర్రు - దిగమర్రు వెళ్లే 165 జాతీయ రహదారి ఉంది. ఈ రహదారికి ఇరువైపులా డ్రెయిన్ సౌకర్యం లేకపోవడంతో మురుగునీరు, వర్షపు నీరు రోడ్డుపైనే ఉంటోంది. గ్రామంలో రోడ్లు దిగువ, మురుగు కాల్వలు ఎగువన ఉండటం కూడ సమస్యగా మారింది. గ్రామంలో పంచాయతీ పరిధిలో మొత్తం 25 డ్రెయిన్లు ఉన్నాయి. వీటిలో 12 డ్రెయిన్లను కట్టించారు. మరో 13 కట్టాల్సి ఉంది. ఇవి కాక ఆటపాక నుంచి అగ్రహారం ఆర్అండ్‌బీ రోడ్డులో, ప్రధాన రోడ్డులోని డ్రెయిన్లను నిర్మించాల్సిన అవసరం ఉంది. ఈ పరిస్థితుల్లో గ్రామానికి మంజూరైన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ వల్ల మురుగు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు.



ఆటపాకలోని 165 జాతీయ రహదారి వెంట నివాసాల నుంచి వస్తున్న మురుగు

చిన్నాపురంలో చిందరవందర

పోర్టురోడ్డు : బందరు మండలంలోని రెండు మేజర్ పంచాయతీల్లో చిన్నాపురం ఒకటి. ఎనిమిది వేలకు పైగా జనాభా ఉన్న ఈ గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి చినుకు పడితే గ్రామంలోని రహదారులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. గ్రామస్థులు మురుగునీరు పారడానికి మార్గాలు చేసుకుని ఆ నీటిని ఖాళీ ప్రదేశాలకు మళ్లిస్తున్నారు. మురుగుకాల్వల్లో నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి వెదజల్లే దుర్గంధానికి ప్రజలకు ముక్కుపుటాలు అదిరిపోతున్న పరిస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో చిన్నాపురంలో రోడ్డు విస్తరణకు, భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ నిర్మాణానికి పచ్చజెండా ఊపడంతో గ్రామంలో మురుగు పారుదల మెరుగుపడుతుందని, అభివృద్ధికి బాటలేర్పడతాయని స్థానికులు భావిస్తున్నారు.

విస్సన్నపేటలో అస్తవ్యస్తం

విస్సన్నపేట: విస్సన్నపేట మేజర్ పంచాయతీలో సక్రమ నిర్వహణ లేని మురుగు కాలువల కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉండాల్సిన మురుగు కాలువ వ్యవస్థ ఏళ్ల తరబడి నిర్వహణకు నోచుకోవడం లేదు. ఫలితంగా రూపురేఖలు కోల్పోయి గ్రామమంతా మురుగుకూపంగా మారింది. ప్రధాన కూడళ్లయిన గాంధీబొమ్మ కూడలి, అంబేద్కర్ కూడలి, లక్ష్మీటాకీస్ కూడలి ప్రాంతాల్లో వర్షం కురిసిన ప్రతిసారీ మురుగు వర్షపు నీటితో కలిసి, సమీపంలోని నివాస ప్రాంతాలను ముంచెత్తుతోంది. అంబేద్కర్ కూడలికి సమీపంలోనే ఉన్న మండల పరిషత్తు, రెవెన్యూ కార్యాలయాల ప్రాంగణం ఒక మోస్తరు వర్షానికే జలమయమవుతోంది. ప్రధాన రహదారి సుమారు మూడు కిలోమీటర్ల మేరకు విస్తరించి ఉండగా అంతర్గత రహదారులు పాతిక కిలోమీటర్ల వరకూ ఉన్నాయి. ప్రభుత్వం భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయటంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంది.

తప్పని నిరీక్షణ

(మొదటి పేజీ తరువాయి)

నెలలకు సంబంధించి రైతులకు రిక్తహస్తమే మిగిలింది. ఈ దఫా ముందుగా సాగు ప్రారంభిద్దామనుకున్న వారికి ఎదురుచూపులే మిగిలాయి. కొత్త ధరల నిర్ణయానికి సంబంధించి కంపెనీలు దాదాపు ఖరారు చేశాయి. ఇక త్వరలోనే మంజూరయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జీఎస్టీ పోటు దీనిపై పడడంతో రైతులపై అదనపు భారం పడనుంది. ఇకనైనా పెరిగిన పెండింగ్ జాబితాను త్వరగా పరిష్కరిస్తేనే రైతులకు ప్రయోజనం దక్కుతుంది.

జిల్లాలో పెరిగిన ఆదరణ : పూర్తిగా వ్యవసాయ ఆధారితమైన కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షపాతం తక్కువ. కృష్ణాలోని పశ్చిమ మండలాల్లో సాగునీటికి కటకటలాడాల్సిందే. సగటు వర్షపాతమూ స్వల్పమే. ఇక్కడ పండించే పంటలకు సూక్ష్మనీటి సేద్య యూనిట్లు బాగా అక్కరకొస్తున్నాయి. వీటి ఆధారంగా సాగు నీటి ఇక్కట్లను అధిగమిస్తున్నారు. ఇటీవలి కాలంలో వర్షపాతం తగ్గడం, పొడి వాతావరణం ఎక్కువ రోజులు నెలకొనడం వల్ల రైతులు ఈ విధానం వైపు మొగ్గు చూపుతున్నారు. మామిడి, మిర్చి, ఆయిల్‌పామ్, మొక్కజొన్న, తదితర పంటలకు బిందుసేద్యాన్ని వాడుతున్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటివరకు 32 వేల హెక్టార్లలో సూక్ష్మ నీటి సేద్య విధానాన్ని ఆచరిస్తున్నారు. 27,106 మంది రైతులకు యూనిట్లు మంజూరయ్యాయి. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లోనే దాదాపు 8 వేల హెక్టార్లకు యూనిట్లు మంజూరయ్యాయి. దీంతో 2017-18 సంవత్సరానికి లక్ష్యాన్ని ప్రభుత్వం పెంచింది. కృష్ణాలో 6,500 హె. నుంచి 8వేల హెక్టార్లకు పెంచింది. రాయితీ మొత్తం కూడా అధికంగా ఉండటంతో రాజధాని ప్రాంతంలో ఆదరణ పెరుగుతోంది. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, ఇతర వర్గాల్లోని సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, అధిక ఆదాయం గల రైతులకు 70 శాతం రాయితీ ఉంది.

పేరుకుపోయిన దరఖాస్తులు : గత ఏడాది వరకు బిందు సేద్యంపై రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు. 2016-17లో కృష్ణా జిల్లాకు లక్ష్యం 5,250 హెక్టార్లు కాగా.. కేవలం 4,303 హెక్టార్లకే తీసుకున్నారు. ఈసారి రాయితీ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. గతంలో కేవలం మీసేవా కేంద్రాల్లోనే నమోదు చేసుకోవాల్సి వచ్చేది. తాజాగా సూక్ష్మ నీటి సేద్య కంపెనీలకు కూడా అవకాశం ఇవ్వడంతో క్షేత్రస్థాయిలో రైతుల చెంతకే వెళ్లి దరఖాస్తులను నమోదు చేశారు. దీని వల్ల అనూహ్య స్పందన కనిపించింది. కృష్ణా జిల్లాలో 7,921 హెక్టార్లకు రైతుల నుంచి వినతులు అందాయి. జూన్ ఆఖరు వరకు విరివిగా బిందు సేద్య యూనిట్లను మంజూరు చేశారు. 2017-18లో కృష్ణా జిల్లాలో 480 హెక్టార్లలో యూనిట్లను అందజేశారు. ఆ తర్వాత జీఎస్టీ రాకతో నిలిచిపోయింది. పన్నుల విషయంలో భారీ తేడా ఉండటంతో కంపెనీలు తమ ధరలను తిరిగి నిర్ణయించాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఇది తేలకుండా ఇవ్వలేని పరిస్థితి. దీని వల్ల యూనిట్ల మంజూరులో జాప్యం చోటు చేసుకుంది. ఎక్కడి దరఖాస్తులు అక్కడే పేరుకుపోయాయి.

జీఎస్టీ రాకతో భారం : వస్తు, సేవల పన్ను అమలు వల్ల అన్నదాతలపై భారం పెరిగింది. బిందు సేద్యం పరికరాలపై భారీగా పన్ను పడడమే ఇందుకు కారణం. దీనిపై 18 శాతం పన్ను విధిస్తున్నారు. గతంలో వ్యాట్ అమలులో ఉన్నప్పుడు కేవలం 5 శాతమే పన్ను ఉండేది. తాజాగా మూడు రెట్లు పెరిగింది. ఇది భారంగా మారనుంది. ఇందులో కొంత ఊరటనిచ్చే విషయం ఏమిటంటే.. ప్రాథమికంగా పరికరాల ధరలు కొంత తగ్గాయి. దీనికితోడు ప్రభుత్వం బిందు సేద్యం యూనిట్లపై రూ.5వేలు రాయితీ ఇస్తుంది. ప్రస్తుతం కూడా ఈ విధానాన్ని కొనసాగిస్తుండటంతో జీఎస్టీ భారం విషయంలో కొంత ఊరట లభిస్తుంది. మొత్తం మీద రైతుపై పన్ను భారం 6 శాతం ఉండనుంది. జులైకు ముందు కంటే ఇప్పుడు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. అసలే ఇబ్బందుల్లో ఉన్న రాజధానిలోని రైతులకు ఈ మొత్తం భరించడం కష్టంగా మారనుంది. గతేడాది రబీలో వేసిన పంటలకు సంబంధించి సరిగా దిగుబడులు రాక కష్టాల్లో ఉన్న వీరికి ప్రస్తుతం పెట్టుబడులు సమకూర్చుకోవడమే తలకుమించిన భారంగా మారింది.

రెండు రోజుల్లో మంజూరు చేస్తాం

జీఎస్టీ రాకతో పరికరాల ధరల నిర్ణయంలో జాప్యం జరిగిన మాట వాస్తవమే. ప్రస్తుతం ధరల విషయం ఓ కొలిక్కి వచ్చింది. రెండు రోజుల్లో యూనిట్లు మంజూరు చేస్తాం. ఇందుకు అనుగుణంగా ఆన్‌లైన్‌లోనూ మార్పు చేస్తున్నాం. సూక్ష్మనీటి యూనిట్ల కంపెనీలు కూడా రిజిస్ట్రేషన్లు చేసుకునే వెసులుబాటు ఇచ్చిన తర్వాత జిల్లాలో రైతుల నుంచి నమోదులు బాగా పెరిగాయి. రెండు నెలలుగా మంజూరు ఆగిపోయింది. ఈ సమస్యను అధిగమిస్తాం. కలెక్టర్ లక్ష్మీకాంతం దీనిపై సమీక్షిస్తున్నారు. త్వరలోనే అందరికీ మంజూరవుతాయి.

- రవికుమార్,
పథక సంచాలకుడు, సూక్ష్మనీటి సేద్యం, కృష్ణా

ముసురుతున్నాయ్..!

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణ విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశాలిచ్చారు. అవసరాన్ని బట్టి వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం విజృంభిస్తున్న జ్వరాలకు దోమలు, కలుషిత నీరే కారణమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. అన్ని రకాల జ్వరాల వ్యాప్తికి కారకం అవుతున్న దోమల నిర్మూలన విషయంలో స్థానిక సంస్థల పరంగా చేపడుతున్న చర్యలు దాదాపుగా శూన్యమేనన్నే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇటీవల నిర్వహించిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో ప్రతిపక్ష ఫ్లోర్ లీడర్ తాతినేని పద్మావతి తోట్లవల్లూరు మండలంలో జ్వరాల వ్యాప్తికి కలుషిత నీరే కారణమంటూ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందిస్తూ తాము క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న పరీక్షల్లో తాగునీరు సురక్షితంగా ఉన్నట్టు నిర్ధారణ అయిందని గ్రామీణ నీటి సరఫరా అధికారులు చెప్పగా.. కలుషిత నీటి కారణంగా మలేరియా కేసులు గుర్తించినట్టు వైద్యారోగ్య శాఖాధికారి స్పష్టం చేశారు. భిన్నమైన సమాధానాలతో అసలు కారణం ఏమిటనేది మాత్రం తెలియలేదు. రక్షిత పథకాలున్న పంచాయతీలన్నింటికి నీటి నాణ్యతను పరీక్షించేందుకు కిట్‌లు ఇచ్చినా అవి ఆయా పంచాయతీల్లో అలంకారానికే పరిమితమయ్యాయి. కనీసం వర్షాకాలం ముందైనా వాటిని వినియోగంలోకి తీసువచ్చేలా చర్యలు చేపట్టే నాథుడే లేరు. దురదృష్టవశాత్తూ ఏ గ్రామంలో అయినా కలుషిత నీటి కారణంగా ఒకరిద్దరు బలి అయ్యాక అప్పుడు విచారణ అంటూ హడావుడి చేసి బాధ్యులపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబాల కళ్లనీళ్లు తుడిచే ప్రయత్నంతో సరిపెట్టేయడమే ఆనవాయితీగా వస్తోంది. దోమల విషయానికొస్తే పాఠశాల తనిఖీ నిమిత్తం వెళ్లి తరగతి గదిలో దోమల కారణంగా పది నిమిషాల పాటు కూర్చోలేక పోయాయని, ఉదయం నుంచి సాయంత్రం వరకూ అనివార్యంగా దోమలతో సహవాసం చేయాల్సిన విద్యార్థుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలని మరో జడ్పీటీసీ సభ్యురాలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎక్కువ శాతం పాఠశాలల్లో ఇదే పరిస్థితి ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని తరగతి గదుల్లో క్రమం తప్పకుండా దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని విద్యాశాఖకు సూచించినా ఆచరణకు నోచుకోవడం లేదు.

దండగమారి దండయాత్ర : దోమల నిర్మూలన కోసం చేసే దండయాత్ర కూడా దండగమారిగా మారిందన్న విమర్శలున్నాయి. ప్రచారం కోసమే అన్నట్టుగా సాగే దండయాత్ర వల్ల వీసమెత్తు ప్రయోజనం కూడా ఉండదన్నది అధికారులకు తెలుసు. ముఖ్యంగా దోమల ఉత్పత్తి కేంద్రాలుగా ఉండే మురుగునీటి నిల్వ, డంపింగ్ యార్డ్, తదితర ప్రాంతాల్లో తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. సాధారణంగా స్థానిక సంస్థలు సమకూర్చుకునే సున్నం, బ్లీచింగ్ పౌడర్, దోమల నిర్మూలనకు ఉపయోగించే రసాయన పదార్థాల్లో నాణ్యత ఏమేరకు ఉంటుందన్నది బహిరంగ రహస్యమే. వీటి వినియోగం ద్వారా అనవసర వ్యయం మినహా ఫలితం శూన్యమే.

☛ మురుగునీటి కాల్వల్లో కిరోసిన్, డీజిల్ కలిపిన ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా గతంలో మచిలీపట్నం పురపాలక సంఘ పరిధిలో మంచి ఫలితం సాధించిన సందర్భాలున్నాయి.

☛ మురుగు కాల్వల్లో గంబూసియా చేపపిల్లలను వేయడం ద్వారా కూడా ఫలితం దక్కించుకోవచ్చు. ఇవి గతంలో చేపట్టినవే అయినా ప్రస్తుతం ఆ దిశగా దృష్టి సారించకుండా నాణ్యత లేని సున్నం, బ్లీచింగ్‌లతో సరిపెట్టేస్తున్నారు.

☛ సక్రమంగా చేయలేని ఫాగింగ్ కూడా నిరుపయోగ చర్యే అవుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దోమల నిర్మూలన, రక్షిత నీటి సరఫరా విషయంలో చిత్తశుద్ధితో కూడిన చర్యలు చేపడితేనే జ్వరాలతో కూడిన మరణ మృందగాలకు, గ్రామాలను వణికించే జ్వర ఘోషకు అడ్డుకట్టపడే అవకాశం ఉంది.

జిల్లాలో జ్వరకారక మరణాలు లేవు

జిల్లాలో ఇప్పటి వరకూ మలేరియా, డెంగీ తరహా జ్వర లక్షణాలతో ఎటువంటి మరణాలు సంభవించ లేదు. కొందరు ప్రైవేటు వైద్యులు రోగుల భయాన్ని ఆసరా చేసుకుని ఇష్టానుసారం చికిత్స చేయడం దురదృష్టకరం. జి.కొండూరు చిన్నారి విషయంలో కూడా మైలవరానికి చెందిన ప్రైవేటు వైద్యుడు రోగనిర్ధారణ సక్రమంగా చేయనట్లు విచారణలో బహిర్గతమైంది. సదరు వైద్యుడు, ల్యాబ్ నిర్వాహకులపై కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. జ్వరాల గురించి ప్రజల భయపడాల్సిన అవసరం లేదు. అవసరమనుకున్న ప్రతి చోటా శిబిరం ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. పారిశుద్ధ్యం, నీటి సరఫరాల విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ముఖ్యంగా ప్రైవేటు వైద్యులు, ల్యాబ్‌లు వ్యక్తిగత లాభం కోసం తప్పుడు నివేదికలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

- డా.టీవీఎస్ఎన్ శాస్త్రి, జిల్లా వైద్యాధికారి

జగన్మాత సేవలో మంత్రి పరిటాల సునీత



మంత్రి సునీతకు దుర్గమ్మ చిత్రపటాన్ని అందజేస్తున్న అధికారులు



అధికారులకు స్వర్ణ పుష్పాలను అందజేస్తున్న గుండా వెంకటరమణ దంపతులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను రాష్ట్ర మంత్రి పరిటాల సునీత ఆదివారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమెకు ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఏఈవో తిరుమలరావు, సూపరింటెండెంట్ ఆనందకుమార్ ఆమెకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కె. సుర్యలత, ఇ. పెంచలయ్య, సీహెచ్ సాంబసుశీల పాల్గొన్నారు.

దుర్గమ్మకు 108 స్వర్ణపుష్పాలు బహూకరణ

ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు కర్నూలు జిల్లా బేతంచర్ల నివాసి గుండా వెంకటరమణ దంపతులు 108 స్వర్ణ పుష్పాలను ఆదివారం బహూకరించారు. అమ్మవారి పూజకు వాటిని వినియోగించాలని కోరారు. దేవస్థానం అధికారులు దాత కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితుల ఆశీర్వచనం చేయగా దేవస్థానం అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

ఆగమ సలహాదారును కలిసిన పాలక మండలి సభ్యులు

ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రి అభివృద్ధి పనుల గురించి దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం పాలకమండలి సభ్యులు ఆదివారం రాష్ట్ర ఆగమ సలహాదారు మద్దూరి వేంకటేశ్వర యాజులుకు వివరించారు. ఈశాన్యంలో ప్రసాదాల పోటు నిర్మాణం, ఆగ్నేయంలో జలపాతం ఏర్పాటు, ఉత్తరం గేటు మూసివేయడం, యాగశాల నిర్మాణం వంటి అంశాలపై సభ్యులకు ఉన్న సందేహాలను ఆగమసలహాదారు దృష్టికి తీసుకెళ్లారు. ఆగమసలహాదారుగా రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాల్లో చేపట్టే కార్యక్రమాలను గతంలో మద్దూరి వేంకటేశ్వర యాజులు తన అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా తెలియజేసేవారు. దానికి అనుగుణంగా దేవస్థానాల కార్యనిర్వహణ అధికారులు, వేదపండితులు, రుత్వికులు ఆగమ సాంప్రదాయాలను పాటించేవారు. వయసు రీత్యా ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నందున దుర్గగుడిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి తనకు తెలియదని, సందేహాలు ఉంటే నివృత్తి చేస్తామని వేంకటేశ్వర యాజులు తెలిపినట్లు సభ్యులు వివరించారు. అంతరాలయంలో నూనె దీపాల కారణంగా అమ్మవారి అలంకరణకు ఎదురయ్యే ఇబ్బందులు కూడా పాలకమండలి సభ్యులు యాజులు వద్ద ప్రస్తావించారు. ప్రధానార్చకులు ఎల్. బదరీనాథ్ బాబు, పాలకమండలి సభ్యులు జి. పద్మశేఖర్, బి. ధర్మారావు, వి. శంకర్‌బాబు, సీహెచ్. సాంబసుశీల, కె. సూర్యలత, ఇ. పెంచలయ్య, ఇ. సాంబశివరావు యాజులును కలిసిన వారిలో ఉన్నారు.

బీసీల కోసం నవంబరులో కొత్త పార్టీ

ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ సంఘం ప్రకటన



సంఘం ప్రచార పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: వెనుకబడిన తరగతుల వారు అభివృద్ధి చెందాలంటే ప్రస్తుతం ఉన్న రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీ రావాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డేరంగుల ఉదయ్‌కిరణ్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సూర్యారావుపేట కాళేశ్వరరావురోడ్డులోని ఒక హోటల్‌లో ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలు 60 శాతం పైబడి ఉన్నా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ ఇది అమలుకు నోచుకోవటం లేదన్నారు. అన్ని రాజకీయపార్టీలు బీసీల ఓట్లతో గెలుపొంది వారిని పావులుగా వినియోగించుకుంటున్నారని వారిని అణగదొక్కుతున్నారన్నారు. బీసీల సత్తా చూపేందుకు పేదల కోసం కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నామని దీనిపై నవంబరు నెలలో విధి విధానాలు, పార్టీ పేరు విడుదల చేస్తామని తెలిపారు. బీసీల ద్రోహి ఆర్. కృష్ణయ్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణాకు చెందిన కృష్ణయ్య ఏపీలో అడుగుపెట్టే అర్హత కోల్పోయారని ఎద్దేవా చేశారు. బీసీల భవిష్యత్తు కోసం, బీసీల తలరాత మార్చే పార్టీ ఏర్పాటు చేస్తామని ఉదయ్‌కిరణ్ పేర్కొన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి చక్రవర్తి, ఏడీ రామాచార్యులు, బత్తుల లక్ష్మీకాంతయ్య, శ్యాంసుందరరావు, లీలాకృష్ణ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'చిట్టిచేతులు - చక్కని రాతలు'

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో 'చిట్టిచేతులు - చక్కని రాతలు' కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాల్ని కొలవటానికి విద్యాశాఖ సిద్ధమవుతోంది. జిల్లాలో ఎమ్మీవోలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలకు దత్తత ఇచ్చిన పాఠశాలల్లో విద్యార్థులకు ఆగస్టు 30లోగా చిన్న రాత పరీక్ష నిర్వహించాల్సి ఉంది. సెప్టెంబరు 1 నుంచి 5 తరగతి వరకు పిల్లలకు తెలుగు, ఇంగ్లిషు, హిందీ, గణితం, సబ్జెక్టుల్లో పరీక్ష నిర్వహిస్తారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులతో ప్రమేయం లేకుండా కేవలం డిక్టేషన్ విధానంలో దత్తత స్వీకరించిన వారు పరీక్ష నిర్వహిస్తారు. ఆగస్టు 31వ తేదీ నుంచి నిర్వహించిన పరీక్షలపై డీఈవో డి. దేవానందరెడ్డి సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాలకు పరీక్ష పేపర్లతో హాజరై పాఠశాలలు, మండలాల వారీగా వివరాలు సమపర్పించాల్సి ఉంటుంది. భవిష్యత్తులో ఆయా పాఠశాలలకు తనిఖీకి వెళ్లినప్పుడు విద్యార్థుల గత, ప్రస్తుత సామర్థ్యాలను పోల్చి చూడనున్నారు.

అక్టోబరు నుంచి ఆనందలహరి నమూనా బోధన

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ఆనందలహరి నమూనా బోధన అక్టోబరు నుంచి ప్రారంభించనున్నారు. ఈలోగా ఎంపికయిన పాఠశాలల్లో ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణ ఇవ్వనున్నారు. ఒక్కో మండలంలో రెండు పాఠశాలలు చొప్పున జిల్లాలోని 50 మండలాల్లో 100 పాఠశాలల్ని ఎంపిక చేశారు. ఎంపికైన ఉపాధ్యాయులకు పది మంది మాస్టర్ కోచ్‌లు శిక్షణ ఇవ్వనున్నారు. డివిజన్‌కు ఇద్దరు చొప్పును ఐదు డివిజన్లకు కలిపి 10 మంది ఇప్పటికే శిక్షణ పొంది ఉన్నారు. ఆనందలహరి బోధనకు ఎంపికయిన ఒక్కో పాఠశాలలకు రూ. 40 వేల విలువైన బోధనాభ్యసన సామగ్రి అందజేయనున్నారు. ఇప్పటికే కంచికచర్ల మండలం పరిటాలలో నమూనా పాఠశాలను ప్రారంభించారు.

విద్యార్థులకు నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే పరీక్ష

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థుల్ని నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే పరీక్షకు ఉపాధ్యాయులు సిద్ధం చేస్తున్నారు. జాతీయ విద్యా శిక్షణ సంస్థ ఎన్‌సీఈఆర్టీ నవంబరు 13లోపు దేశవ్యాప్తంగా ఒకేరోజు ఈ పరీక్ష నిర్వహించనుంది. దీనికి సంబంధించిన ఉపాధ్యాయులకు ఈ నెల 21, 22, 23 తేదీల్లో దూర దృశ్య, శ్రవణ పద్ధతిలో శిక్షణ ఇచ్చారు. జిల్లాలో 3, 5, 8 తరగతులకు సంబంధించి ఒక్కో తరగతిలో 52 పాఠశాలలు చొప్పున ఎంపిక చేశారు.

సర్వశిక్షా అభియాన్ ఏఎంవోగా శ్యాంసుందరరావు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా సర్వశిక్షా అభియాన్ (ఎస్‌ఎస్‌ఏ) ఇన్‌ఛార్జి ఏఎంవోగా ఆర్. శ్యాంసుందరరావు నియమితులయ్యారు. ఆయన సహాయ ఏఎంవోగా నియమితులయినప్పటికీ ఏఎంవో పోస్టు ఖాళీగా ఉండటంతో అదనపు బాధ్యతలు అప్పగించారు. పెనుగంచిప్రోలు ఉన్నత పాఠశాలలో పాఠశాల సహాయకుడిగా పనిచేస్తున్న ఆయన అసిస్టెంట్ సెక్టోరియల్ ఆన్‌లైన్ పరీక్ష రాసి ఎంపికయ్యారు. ఆయనకు తాత్కాలిక ఏఎంవోగా ఎస్‌ఎస్‌ఏ పీవో కేడీవీఎం ప్రసాదబాబు బాధ్యతలు అప్పగించారు.

31న ఆప్కో పాలకవర్గ సమావేశం

పెడనగ్రామీణం, న్యూస్‌టుడే: ఆప్కో పాలకవర్గ సమావేశాన్ని ఈ నెల 31న ఉదయం 10 గంటలకు విజయవాడలోని ఏలూరు రహదారిలో గల ఆప్కో భవనంలో నిర్వహించనున్నారు. ఆప్కో అధ్యక్షుడు గుజ్జల శ్రీనివాసరావు అధ్యక్షత వహించే ఈ సమావేశంలో 13 జిల్లాల ఆప్కో డైరెక్టర్లు, ఎండీ శ్రీనివాస్ శ్రీనరేష్ పాల్గొననున్నారు. ఆప్కోకు సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు విజయవాడ డివిజన్ ఆప్కో సీనియర్ మార్కెట్ మేనేజర్ నరసింహమూర్తి తెలిపారు. రాష్ట్రం విడిపోయినప్పటికీ ఇప్పటివరకు ఆప్కో కార్యకలాపాలు హైదరాబాద్ కేంద్రంగానే కొనసాగుతున్న అంశంపై కూడా చర్చించనున్నట్లు సమాచారం.

ఈ-పోస్‌తో ఎరువులు విక్రయించకుంటే చర్యలు



సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల వ్యాపారులు

పెనమలూరు, న్యూస్‌టుడే: ఈ-పోస్ ద్వారానే డీలర్లు రైతులకు ఎరువులను విక్రయించాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహారావు తెలిపారు. ఆదివారం పోరంకి సాయిబాలాజీ కల్యాణ మండపంలో కృష్ణా జిల్లా ఎరువులు, పురుగు మందుల రిటైల్ డీలర్ల సమావేశం జరిగింది. నరసింహారావు మాట్లాడుతూ ఈ-పోస్ విధానం ద్వారా ఎరువులను విక్రయించడం ద్వారా భవిష్యత్‌లో రైతులకు అనేక ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయన్నారు. రైతులు తమ ఆధార్ సంఖ్యను తప్పనిసరిగా ఎరువుల విక్రయం సందర్భంగా నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ విధానం ద్వారా విక్రయించిన ఎరువులకే ప్రభుత్వం ఆయా కంపెనీలకు సబ్సిడీలను అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమాచారాన్ని రెవెన్యూ విభాగానికి అనుసంధానం చేశామన్నారు. దీనివల్ల రైతులు ఏఏ ఎరువులను వినియోగిస్తున్నారు? ఆయా రైతులకు చెందిన భూమి మట్టి నమూనా వివరాలు, ఎంత ఎరువును వాడుతున్నారు? అన్న అంశాలను కంప్యూటర్లు క్రోడీకరించుకొని మెరుగైన సూచనలు రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ-పోస్ ద్వారా ఎరువులను విక్రయించని డీలర్లపై చర్యలు తీసుకొని వారి లైసెన్సులు రద్దుచేస్తామని జేడీ నరసింహారావు హెచ్చరించారు. ప్రముఖ ఆడిటర్ పి. లక్ష్మణరావు జీఎస్‌టీ విధానంపై పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ డైరెక్టర్ సునీల్ కుమార్, పెనమలూరు ఏవో లంకా శ్రీనివాస్, రిటైల్ డీలర్ల సంఘ అధ్యక్షుడు కొత్తపల్లి విజయకుమార్, ప్రతినిధులు భీమవరపు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు ఆరోపణ



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు

తిరువూరు, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు డిపాజిట్లను నాలుగు నెలల్లో చెల్లిస్తామని, ఆత్మహత్యలకు పాల్పడిన బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చుకోవటంలో విఫలమైందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు ఆరోపించారు. అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన చైతన్యయాత్ర ఆదివారం తిరువూరు చేరుకుంది. స్థానిక బైపాస్ రోడ్డులో యాత్ర చేపట్టిన నాయకులకు ఏజెంట్లు, ఖాతాదారుల నుంచి ఘనస్వాగతం లభించింది. అనంతరం ప్రదర్శనగా బోసుబొమ్మ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో ముప్పాల మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల విషయంలో మంత్రివర్గంలో చర్చిస్తున్నట్లు వార్తలు వస్తున్నా, ఆచరణలో మాత్రం పాలకులకు చిత్తశుద్ధి కొరవడిందని ఎద్దేవా చేశారు. బాధితులకు మనోధైర్యాన్ని కల్పించి, ఆత్మహత్యలు పరిష్కారం కాదని భరోసా ఇచ్చేందుకే ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. సీపీఐ జిల్లా అక్కినేని వనజ, జిల్లా కార్యవర్గ సభ్యుడు తూము కృష్ణయ్య ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి సుందరరావు, సీహెచ్ వెంకటేశ్వరరావు, నాగుల్‌మీరా, బాణాల అశోక్, సాయిబాబా, పల్లపు మురళి, ఎస్‌కే సుభాని, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బి. తిరుపతిరావు, జి. భద్రం, జె. శ్రీను, రాజా, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సినిమాలు

● శ్రీనటరాజ్-నక్షత్రం ● రేవతి-ఫిదా ● మినీరేవతి-లై ● శ్రీవినాయక్-జయ జానకి నాయక ● సిరికృష్ణ- అర్జున్‌రెడ్డి ● సిరివెంకట్- వివేకం ● వెంకటేశ్వర- నేనే రాజు నేనేమంత్రి ● రాంశాంతి- గౌతమ్‌నంద ● రామరాజు- ఆనందోబ్రహ్మ ● బృందావన్- విఐపి-2

మచిలీపట్నం

104 సమాచారం

బందరు మండలంలోని నెలకుర్రు, భోగిరెడ్డిపల్లి గ్రామాల్లో సోమవారం 104 వాహనం ద్వారా రోగులకు వైద్యసేవలు అందిస్తారు. ఆయా గ్రామాలకు చెందిన రోగులు వినియోగించుకోవాలని వైద్యులు కోరారు.

- న్యూస్‌టుడే, గొడుగుపేట

34@8

పంచాయతీల్లో కనిపించని అభివృద్ధి

పేరుకుపోతున్న సమస్యలు

ఉన్నవారిపై అదనపు భారం



చిన్నాపురం గ్రామంలో రోడ్డుపైకి వచ్చిన మురుగునీరు

పల్లెలు ప్రగతికి పట్టుకొమ్మలు అనేది నానుడి. గ్రామాలు అభివృద్ధిని సాధిస్తేనే అంతటా అభివృద్ధి సాధ్య పడుతుందనేది అందరికీ తెలిసిన వాస్తవం. గ్రామ పరిపాలనలో సర్పంచి పాత్ర ఎంత కీలకమో కార్యదర్శి పాత్ర కూడా అంతే కీలకం. అయితే బందరు మండలంలో మాత్రం కార్యదర్శుల కొరత తీవ్రంగా వెంటాడుతుండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని 34 పంచాయతీలకు కేవలం 8 మంది కార్యదర్శులు మాత్రమే విధులు నిర్వహిస్తుండటంతో వారిపై అదనపు భారం పడుతోంది. మరోవైపు ప్రజలు సైతం తమ పనులు సకాలంలో పూర్తికాక కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

– న్యూస్‌టుడే-పోర్టురోడ్డు

మచిలీపట్నం మండలంలో మొత్తం 34 పంచాయతీలుండగా దాదాపు 90పైచిలుకు గ్రామాలున్నాయి. మొత్తం యాభై వేల పైచిలుకు జనాభా పల్లెల్లో నివసిస్తున్నారు. వీటిలో చిన్నాపురం, తాళ్లపాలెం పంచాయతీలను వాటికున్న ప్రజల సంఖ్యను బట్టి మేజర్ పంచాయతీలుగా పరిగణిస్తున్నారు. గ్రామ పరిపాలనలో ప్రభుత్వాధికారిగా కార్యదర్శి పాత్ర ఎంతో కీలకం. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, గ్రామంలో సమస్యల పరిష్కారంలోనూ కార్యదర్శికి సింహభాగం ఉంటుంది. అంతేకాకుండా ధ్రువపత్రాల జారీ తదితర సేవలకు కూడా కార్యదర్శికి ప్రాముఖ్యత ఉంది. బందరు మండలంలో మాత్రం ఇన్‌ఛార్జిల పాలన కొనసాగుతుండటంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో మౌలికసదుపాయాల కొరత వెంటాడటమే కాకుండా ప్రజలకు అందించే సేవల నిమిత్తం ఎవరు ఎప్పుడు ఎక్కడ ఉంటారో కూడా తెలియని పరిస్థితి ఉంది.

కార్యదర్శులు ఎనిమిది మందే..: బందరు మండలంలో పల్లెతుమ్మలపాలెం, పోలాటితిప్ప, కోన పంచాయతీలకు బాలాజీ, బుద్దాలపాలెం, గరాలదిబ్బ, భోగిరెడ్డిపల్లి, ఎన్.గొల్లపాలెం, పెదయాదర గ్రామాలకు నాగరాజులు కార్యదర్శులుగా ఉన్నారు. చినకరగ్రహారం, కరగ్రహారం, పొట్లపాలెం, గోపువానిపాలెం పంచాయతీలకు సూర్యప్రకాశరావు, వాడపాలెం, తుమ్మలచెరువు, కొత్తపల్లెతుమ్మలపాలెం గ్రామాలకు రవికుమార్‌లు సేవలందిస్తున్నారు. మంగినపూడి, తపశిపూడి, గోకవరం, సిరివెళ్లపాలెం, పెదపట్నం గ్రామాలకు అబ్దుల్‌ఫరూక్, తాళ్లపాలెం, గుండుపాలెం, కానూరు, రుద్రవరం గ్రామాలకు రాధాకృష్ణన్‌లు కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు. ఎస్.ఎన్.గొల్లపాలెం, సీతారామపురం, నెలకుర్రు చిన్నాపురం పంచాయతీలకు కోదండరామయ్య, మేకవానిపాలెం, పోతేపల్లి, పోతిరెడ్డిపాలెం, అరిశేపల్లి, సుల్తానగరం, బొర్రపోతుపాలెం పంచాయతీలకు నరసింహారావులు కార్యదర్శులుగా కొనసాగుతున్నారు.



పల్లెతుమ్మలపాలెం గ్రామంలో నిరుపయోగంగా పంచాయతీ నీటి పథకం(పాతచిత్రం)

క్షేత్రస్థాయిలో ఇబ్బందులు..

ఒక్కో కార్యదర్శి నాలుగు నుంచి ఆరు పంచాయతీలకు విధులు నిర్వహించాల్సి రావడం ఇబ్బందికరంగా మారింది. అయినప్పటికీ వారు తమ వీలైనంతవరకు సేవలందిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తి గ్రామీణ వ్యవస్థను కుంటుపడేలా చేస్తున్నాయనేది వాస్తవం. కార్యదర్శులు కూడా పనిభారం పెరిగిందంటూ వాపోతున్నారు. దీంతో ఒక్కోరోజు ఒక్కో గ్రామంలో విధులు నిర్వహించాల్సి రావడంతో వారు ప్రయాణభారంతో సేవలపై పూర్తిస్థాయిలో మనస్సు లగ్నం చేయలేకపోతున్నారు. ఫలితంగా గ్రామాల్లో సమస్యలు ఒక్కొక్కటిగా తెరమీదకు వస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కోన, చిన్నాపురం, తుమ్మలచెరువు తదితర గ్రామాల్లో చిన్నపాటి చినుకుకే రహదారులన్నీ చిత్తడిగా మారుతున్నాయి. ఎన్.గొల్లపాలెం గ్రామంలో వర్షానికి తటాకాన్ని తలపిస్తున్నాయి. డ్రెయినేజీలు, కచ్చాడ్రెయిన్లలో పూడికతీతలు తీయడం, క్రమం తప్పకుండా బ్లీచింగ్ చల్లించడం, దోమల మందు పిచికారీ చేయడం వంటి కార్యక్రమాలకు కూడా కొన్ని సందర్భాల్లో విఘ్నాలు ఏర్పడుతున్న పరిస్థితి ఉంది. నిర్వహణ సరిగా లేకపోవడంతో పల్లెతుమ్మలపాలెం వంటి గ్రామాల్లో పీడబ్ల్యూఎస్(పంచాయతీ నీటి పథకం) మూలకు చేరింది. పోలాటితిప్ప, పల్లెతుమ్మలపాలెం, ఎస్.ఎన్.గొల్లపాలెం వంటి గ్రామాల్లో తుమ్మచెట్లు ప్రజలకు ఇబ్బందికరంగా మారాయి. ఇవన్నీ ఓ ఎత్తయితే కార్యదర్శుల కొరత కారణంగా జనన, మరణ తదితర ధ్రువీకరణ పత్రాల జారీలో సైతం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కో కార్యదర్శికి రమారమి నాలుగేసి గ్రామాలు బాధ్యతలు ఉండటంతో వారు ఏ సమయంలో ఎక్కడ ఉంటారో ప్రజలకు అర్థం కావడం లేదు. ఫోన్ చేసినప్పటికీ వారు వేరే గ్రామంలో ఉన్నారని చెప్తుండటంతో ధ్రువపత్రాల జారీ ప్రక్రియ ఆలస్యమవుతుందనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మండలంలో కార్యదర్శుల నియామకం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం నియమించాలి



కార్యదర్శుల నియామకం ప్రభుత్వం చేపట్టాల్సి ఉంది. 34 పంచాయతీలకు 8 మంది కార్యదర్శులే ఉన్నప్పటికీ గ్రామాల్లో పరిపాలన సమర్థవంతంగానే సాగిస్తున్నాం. చిన్నచిన్న ఇబ్బందులు తప్ప ప్రజలకు పెద్దగా ఇబ్బందులు తలెత్తడం లేదు. కేవలం బందరు మండలానికే కాదు చాలా మండలాల్లో ఈ సమస్య ఉంది. ప్రభుత్వం కూడా ఈ విషయంపై పట్టుదలతోనే ఉంది. త్వరలోనే కార్యదర్శుల నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. సాధ్యమైనంత త్వరగా నియామకాలు జరుగుతాయని మేమంతా ఎదురుచూస్తున్నాం. **- గోర్జి వెంకట సూర్యనారాయణ, ఎంపీడీవో, మచిలీపట్నం**

అవీ.. ఇవీ

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: ✤ మండలంలోని పోలాటితిప్ప, పల్లెతుమ్మలపాలెం, వాడపాలెం తదితర గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. దైవజనులు వాక్యోపదేశం చేశారు. ✤ మండల పరిధిలోని కమ్మవారి చెరువు గ్రామంలోని తుపాను రక్షిత భవనంలో కొందరు ధాన్యం నిల్వ చేసుకుంటున్నారు. ప్రజలకు ఆసరాగా నిలవాల్సిన తుపాను భవనంలో ధాన్యపు బస్తాలను ఉంచడం తగదని వెంటనే వాటిని తీయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ✤ మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో రహదారికి అడ్డంగా కంకర గుట్టలు తదితరాలు వేయడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అడ్డంగా ఉన్న వాటిని తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నియోజకవర్గంలో నేడు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: ☛ సోమవారం ఉదయం 10.30 నుంచి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ☛ ఉదయం 10 గంటల నుంచి మండల కార్యాలయం, పురపాలక సంఘ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, తహసీల్దారు కార్యాలయాల్లో మీ కోసం అర్జీలను స్వీకరిస్తారు. ☛ పట్టణంలోని బచ్చుపేట శివాలయంతో పాటు పలు శైవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. ☛ సువర్ణ కల్యాణ మండపంలో మచిలీపట్నం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఏకపాత్రాభినయం పోటీలు జిల్లాస్థాయిలో నిర్వహిస్తారు.

కాలనీ కబుర్లు

భాస్కరపురం,న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని పరాసుపేట,చిలకలపూడి,గాంధీనగర్ తదితర ప్రాంతాల్లోని రహదారులపై గుంతలు ఏర్పడడంతో వర్షపునీరు నిలిచిపోతుంది. దీంతో వాహనదారులు, కాలినడకన వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ✤ భాస్కరపురంలోని జైలురోడ్డు అసంపూర్తిగా నిర్మించడంతో రహదారిపై ప్రయాణించే వారు అసౌకర్యానికి గురవుతున్నారు. త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ✤ శివారు ప్రాంతమైన రాడారు కేంద్రం సమీపంలోని ప్రాంతం ఖాళీగా ఉండటంతో వర్షపు నీరు చేరుతుంది. దీంతో రాత్రి సమయాల్లో దోమల బెడద ఎక్కువవుతుంది. వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు అధికారులు ఆ ఖాళీ ప్రాంతాన్ని మెరక చేసి నీరు నిల్వలేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ✤ పట్టణంలోని పలు ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు పెరిగి పోవడంతో విషసర్పాలు,క్రిమికీటకాలు చేరుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఆర్‌టీసీ కాలనీ,ఎల్‌ఐసీ కాలనీ,లక్ష్మణరావుపురం తదితర ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది.

ధరవరలు

రైతుబజారు కూరగాయల ధరలు(నిన్నటివి)

కిలో రూపాయల్లో..వంగ 25 బెండ 10, దొండ 22, టమాట 35, సొర 08, 10, దోస 12, బంగాళదుంప14, పచ్చిమిర్చి 20, బీర 16, బీట్‌రూట్ 26, బీన్స్ 50, అలసందలు 20, చిలకడదుంప 30, క్యాబేజీ 14, అరటికాయ 7, 8, మునగ 05, 04, చామ 26, కాకర 20, కంద 24, కీరదోస 20, క్యాప్సికం 44, ఉల్లిపాయలు 24, క్యారెట్ 44, కొత్తిమీర 14, 05, గోరుచిక్కుడు 20 సోమవారంఉదయం 7గంటలవరకు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి ల్యాండ్ ఫోన్ 220100కు చేసి సంప్రదించవచ్చు.

'నడక ద్వారా ఊబకాయం తగ్గించుకోవచ్చు'

భాస్కరపురం: నడక ద్వారా ఊబకాయం తగ్గించుకోవచ్చని ప్రముఖ కీళ్లు, వెన్నెముక,శస్త్రచికిత్స నిపుణులు డా.రాళ్లపల్లి రామ్‌ప్రసాద్ అన్నారు. స్థానిక గాంధీనగర్‌లోని వాకర్స్ భవనంలో ఆదివారం నడుమునొప్పి,చికిత్స,నివారణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊబకాయం నడుమునొప్పికి కారణమని తెలిపారు. అలాంటి నడుమునొప్పికి కేవలం నడకద్వారానే శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. సదస్సులో ఉదయపు నడక మిత్రమండలి అధ్యక్ష కార్యదర్శులు యక్కల కరుణాకరరావు, ఎం.కిషోర్,వాకర్స్ డిప్యూటీ జిల్లా గవర్నర్ పెసల వెంకటేశ్వర్లు,మహిళా విభాగం అధ్యక్షురాలు బి.వింధ్యారాణి తదితరులు సభ్యులు,స్థానికులు పాల్గొన్నారు.

యువజన సంఘం నూతన కమిటీ

భాస్కరపురం,న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ అంబేడ్కర్ యువజన సంఘాన్ని నియమించినట్లు కృష్ణా జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వై.శ్యామ్‌కుమార్, కర్రా సునీల్ కుమార్‌లు తెలిపారు. ఈ సంఘం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘానికి అనుబంధంగా పనిచేస్తుందన్నారు. అధ్యక్షుడిగా కర్రా.గణేష్, ఉపాధ్యక్షులుగా యు.గణేష్,ఈ.చైతన్య ,ప్రధాన కార్యదర్శిగా జి.రాందాసు, సంయుక్త కార్యదర్శులుగా జి.వినోద్,ఎన్.ధర్మతేజ, నిర్వాహక కార్యదర్శులుగా ఎన్.శామ్యుల్, నరేష్,సిహెచ్ మనోహర్,పి.సంజయ్‌గాంధీ, కోశాధికారిగా ఎం.రాజేంద్రప్రసాద్‌లను నియమించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మచిలీపట్నం

చిరుధాన్యాలపై అవగాహన

కృత్తివెన్ను : చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించేందుకు డ్వాక్రా సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ, బుధవారాల్లో మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.



గానుగసెంటరులో విద్యుద్దీపాలంకరణలో గణనాథుడు



బీచ్‌లో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు



సోమూస్కూల్ ప్రాంతంలో కూల్‌డ్రింక్స్‌తో అలంకరణ

లంబోదరా.. పాహిమాం

గొడుగుపేట, పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: పట్టణపరిధిలోని ఆయా ప్రాంతాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. జడ్పీసెంటరు వినాయక ఆలయంలో ప్రత్యేకపూజలతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బస్టాండ్ సెంటరుతోపాటు కోనేరు సెంటరు, చలరస్తా సెంటరు, రాజాగారి సెంటు, బ్రహ్మపురం తదితర కూడళ్లలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పండితుల ఆధ్వర్యంలో పలువురు దంపతులు పీటలపై కూర్చుని పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. బుట్టాయిపేటి చిట్టిపిల్లారయ్య దేవాలయంలో భజనలు, భక్తిగీతాల ఆలాపన తదితర కార్యక్రమాలు చేపట్టారు. పాతరామన్నపేట ప్రాంతంలో ఏర్పాటుచేసిన గణనాతునికి బత్తాకాయలతో అలంకరణ చేశారు సోమూస్కూల్ సమీపంలో గణపతిని కూల్‌డ్రింక్స్‌తో అలంకరించారు. రామానాయుడుపేట తదితర ప్రాంతాల్లోని గణనాథులను ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవాలు ప్రారంభించి ఆదివారం నాటికి మూడవరోజు కావడంతో గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల్లోని విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి మంగినపూడి బీచ్‌లో నిమజ్జనం చేశారు. ఊరేగింపులో కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.


పోర్టురోడ్డు: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన గణనాథుల విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మండలంలోని తాళ్లపాలెం, సిరివెళ్లపాలెం, వెంకటాపురం, బుద్ధాలపాలెం, తపశిపూడి, గోకవరం, రెడ్డిపాలెం తదితర గ్రామాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాలకు భక్తులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. వివిధ రకాలైన అలంకరణలతో గణపతి ప్రతిమలు మరింత నూతనశోభను సంతరించుకుంటున్నాయి.



పాతరామన్నపేటలో బత్తాయిలతో అలంకరణ



తపశిపూడి గ్రామంలో ఆకట్టుకుంటున్న గణనాథుని ప్రతిమ



బుద్దాలపాలెం గ్రామంలో కొలువైన వినాయకుడు



ఊరేగింపులో గాంధీనగర్ విగ్రహం



రెడ్డిపాలెం గ్రామంలో పూజలందుకుంటున్న పార్వతీ తనయుడు



వెంకటాపురం గ్రామంలో గణేశ్‌ని దర్శించుకుంటున్న భక్తులు

విద్యార్థులకు ఉపకార వేతనాలు

బుట్టాయిపేట(గొడుగుపేట),న్యూస్‌టుడే: అవోపా సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ అన్నారు. పట్టణంలోని బుట్టాయిపేట అన్నం వీరరాఘవమ్మ, రాఘవరావు కల్యాణమండపంలో అవోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకారవేతనాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో 120మంది పేదవిద్యార్థులకు లక్షరూపాయలు ఉపకారవేతనాలుగా అందించడం అభినందనీయమన్నారు.. నంబూరి గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘ జిల్లా అధ్యక్షుడు కొత్తగుండు రమేష్, కొల్లూరి రామ్మోహనరావు, కూరాళ్ల రామచంద్రరావు, పాలకుర్తి సూర్యవరప్రసాదు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల పదవీ విరమణచేసిన బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి నంబూరి లక్ష్మీనందన్‌ను సత్కరించారు.

సేవకు నిలువెత్తురూపం మదర్ థెరిసా



దేవునితోట యానాదులకాలనీలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ బాబా ప్రసాద్

గొడుగుపేట, న్యూస్‌టుడే: సేవకు నిలువెత్తురూపం మదర్‌థెరిస్సా అని మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ అన్నారు. పట్టణంలోని దేవునితోట యానాదుల కాలనీలో హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాదు ముఖ్య అతిథిగా పాల్గొని మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె సేవలను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా ఛైర్మన్ స్థానిక బాలలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇలియాస్‌పాషా, యండూరి సురేష్, జిల్లా ఆసుపత్రి కమిటీ సభ్యుడు అబ్దుల్ అజీమ్, మాలమహానాడు నియోజకవర్గ కన్వీనర్ కొండ్రు శామ్యూల్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

థెరిసా సేవాసమితి సేవలు ప్రశంసనీయం

మదర్ థెరిసా సేవాసమితి సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం అన్నారు. సమితి ఆధ్వర్యంలో చిలకలపూడి థెరిసా విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సమితి సేవలను కొనియాడారు. సమితి గౌరవాధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా సేవాసమితి ద్వారా పేదప్రజలకు సేవచేసే అవకాశం కలిగిందన్నారు. సమితి ప్రతినిధులు పైడిపాముల గురుప్రసాదు, కుమ్మరి జలాచంద్రుడు, గుంపెన రమేష్, అల్లాడ రాజా, నాంచారయ్యలతోపాటు హైదరాబాదు మదర్ థెరిసా ట్రస్టు గౌరవ అధ్యక్షుడు గ్రంథి విజయకుమార్, వైశ్యాబ్యాంకు అధికారి తాడేపల్లి రమేష్, చలమలశెట్టి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి

భాస్కరపురం, న్యూస్‌టుడే: ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని మేకావారిపాలెం గ్రామ సర్పంచి జొన్నలగడ్డ పాండురంగారావు అన్నారు. స్థానిక నవీన్‌మిట్టల్ కాలనీలో గోల్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖుడు వాలిశెట్టి తిరుమలరావు మాట్లాడుతూ పేదరికం నిర్మూలనకు ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. 2030 నాటికి ప్రపంచంలో ఉన్న దేశాలు అన్ని అభివృద్ధి చెందాలని పీఎంసీ జిల్లా కన్వీనర్ టి.మధుసూదనరావు ఆకాంక్షించారు. సంస్థ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ 17 లక్ష్యాలు,169 ఉప లక్ష్యాలతో కూడిన అభివృద్ధి లక్ష్యాల ద్వారా సంపూర్ణమైన ప్రగతి సాధించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని తెలిపారు. పలువురు సంస్థ సభ్యులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మురళి, ఎ. షరీఫ్,ఎం. శామ్యూల్,సత్యనారాయణ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలు ప్రాణదాతలు

ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు

పరాసుపేట(గొడుగుపేట), న్యూస్‌టుడే: రక్తదాతలు ప్రాణదాతలు అని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. పట్టణంలోని పరాసుపేట కేవీఆర్‌పార్కులో కౌన్సిలర్ కొట్టే వెంకట్రావు ఫ్రెండ్స్‌సర్కిల్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకు, పట్టాభి రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన, మున్సిపల్ ఛైర్మన్ బాబా ప్రసాదుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం కొరత ఏర్పడితే ఎంతోమంది ప్రాణాలను కోల్పోవాల్సి వస్తుందని, అవగాహనతో ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. రక్తదానంపై చాలా మంది అపోహలతో ఉంటారని, అలాంటి వాటిని విడనాడాలని కోరారు. రక్తదాన ఆవశ్యకతను గుర్తించి వెంకట్రావు పలుమార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించి తన ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు. దీంతో సామాజిక సేవాకార్యక్రమాల్లో కూడా ముందంజలో ఉంటూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. మున్సిపల్‌ఛైర్మన్ బాబాప్రసాదు మాట్లాడుతూ ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు వ్యక్తులకు అందించి వారిని ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వెంకట్రావు అభినందనీయులని అన్నారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తలారి సోమశేఖర్, మాజీ గ్రంథాలయసంస్థ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇలియాస్‌పాషా తదితరులు ప్రసంగించారు. జిల్లాఆసుపత్రి ఆర్ఎంవో డా. అల్లాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఏడాదికి రెండు నుంచి మూడుసార్లు రక్తదానం చేయవచ్చని చెప్పారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు కార్యదర్శి గొరిపర్తి పాపరాజు, కెవి శివప్రసాదు తదితరులు పాల్గొన్నారు. పెక్కు సంఖ్యలో యువకులు రక్తదానం చేయగా నిర్వాహకులు వారికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బోయిన రాజు, మజ్జి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.



శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్సీ అర్జునుడు, ఇతర ప్రజాప్రతినిధులు

పశువులను రోడ్డుపై వదిలితే చర్యలు

గొడుగుపేట, న్యూస్‌టుడే: పశువులను రోడ్డుపై వదిలితే చట్టపర చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. పురపాలక సిబ్బందితో కలిసి పోలీసులు ప్రత్యేకడ్రైవ్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో రహదారులపై సంచరిస్తూ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న పశువులను తీసుకువచ్చి రేవతి సెంటరులోని ఖాళీస్థలంలో ఉంచారు. పలుమార్లు హెచ్చరించినా యజమానులు పట్టించుకోవడం లేదని, కోర్టు దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అయితే పశువులకు మేత, నీళ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాయని యజమానులు వాపోతున్నారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 55908.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 98483 43452.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. ✆ 88972 67259.

పార్ట్ / ఫుల్ టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్ చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు). Cont: 7799406283, 8142203674.

HEALTH CARE

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

MARRIAGE SERVICES

FUNCTION HALLS

సాయిబాలాజీ కళ్యాణవేదిక MG రోడ్, పోరంకి. బర్త్‌డే, పంచెలు, ఓణీలు, ఎంగేజ్‌మెంట్ మొదలగు ఫంక్షన్స్‌కు 200 మందికి బఫెట్ మీల్స్‌తో ప్యాకేజీ 99,999/-లు (పగలు మాత్రమే) ✆ 92464 72573.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

L&T మేధాటవర్స్‌కు వెనుక, 0.3 KM దూరంలో 150 హౌస్‌లు నిర్మించబడిన టౌన్‌షిప్‌నందు 2 BHK 36 లక్షలు, విల్లాస్ 55 లక్షలు నుండి, లోన్ సౌకర్యంతో కలవు. ✆ 93464 92929.

పొలములు, ఇళ్ళు, ఇండ్ల స్థలములు అమ్మదలచిన, కొనదలచిన సం॥ అందుబాటు రేటులో 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సం॥ 79814 99420.

FLAT FOR SALE

S.Ft. 3,300/-లకే VJA బందరురోడ్డు దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, జిమ్, హోంథియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్టుమెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర: 73372 43565, 94401 20033.

2 BHK Under Construction Flats and Commercial Space in Currencynagar are for Sale ✆ 91004 42647, 43.

2BHK Budjet Flats in Ramavarappadu & Nidamanuru for Sale. Loan Facility available. ✆ 91004 42651, 91004 42642.

శ్రీనివాసానగర్ బ్యాంక్ కాలనీ వీరకాకాని వీధిలో 2 B/R తూర్పు ఫేసింగ్ గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకం. ✆ 80088 00899, 70327 25262.

PLOT FOR SALE

వినాయకచవితి ఆఫర్: లోకాస్ట్ ప్లాట్స్: టూవీలర్ ఫ్రీ బందరురోడ్డు - పామర్రు దగ్గర ఉరుటూరులో ఇళ్ళకు దగ్గర ఇల్లు కట్టుకొనుటకు & మంటాడ రోడ్డు ఫేస్‌లో CRDA ప్లాట్స్ ✆ 88018 03689.

విజయవాడ - గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

ఫ్లాష్.. ఫ్లాష్... అమరావతి, ఔటర్ రింగ్‌రోడ్డుకు దగ్గర, 100 చ.గ. 3.50 లక్షలు & గన్నవరం, నూజివీడులలో CRDA ప్లాట్లు కలవు. ఓపెనింగ్ ఆఫర్ 5 గ్రా. గోల్డ్ ఫ్రీ. ✆ 89858 22844.

REPAIRS

A.Cలు, వాషింగ్ మెషిన్స్, T.V లు గ్యారంటీగా మీఇంటి వద్దనే రిపేరు చేయబడును. మరియు ప్లంబింగ్ వర్క్స్ కొరకు సంప్ర MR ఎలక్ట్రానిక్స్, పటమట, విజయవాడ. ✆ 83414 00281, 84999 50163.

TO-LET

SLV అంజని హైట్స్, Opp: పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజి అన్ని సౌకర్యాలతో గేటెడ్ కమ్యూనిటీలో 3 BHK ఫ్లాట్స్ అద్దెకు కలవు. ✆ 99122 43303, 91776 66066.

One BK Apartment on Rent at Poranki Krishnaveni School Road. Please Contact Mobile 8008016379

చుట్టుగుంట సెంటర్, BSNL ఆఫీసు ఎదురు సందు JMD భవన్ G/Fలో (తూర్పు) 1600 చ॥అ॥ 3 BHK ఫ్లాట్ కార్ పార్కింగ్, AC, ఫర్నీచర్‌తో సహా ఫ్యామిలీస్/ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 94401 04646

గన్నవరం, Airport, IT Park, Medical College & Industrial Park లకు సమీపంలో ఉన్న 6 BHK (All Attached) Lift & Car Parkingతో ఉన్న Individual Triplex House అద్దెకు కలదు. ✆ 78934 57777.

విజయవాడ పోరంకి ప్రభునగర్, బొప్పన హాస్పిటల్ వెనుక 3 బెడ్‌రూమ్ Flat అద్దెకు కలదు. వివరాలకు: 96403 31999.

COMMERCIAL

గవర్నరుపేట బీసెంట్‌రోడ్డు LIC బిల్డింగ్ ప్రక్కన హెల్ప్ హాస్పటల్ రోడ్డులో 1st & 2nd ఫ్లోర్స్ (1560 Sq.Ft ఒక్కొక్కటి) పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు ఇవ్వబడును. బ్యాంక్‌లకు గాని & ఆఫీసులకు గాని అనుకూలం. (లిఫ్ట్ సౌకర్యం కలదు) ✆ 98498 15569.

SECONDS SALE

శ్రీ బాలాజీ ట్రేడర్స్ పాత డబుల్ కాట్, ఫర్నీచర్, బీరువాలు, A/C లు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్స్, బ్యాటరీలు, పాత కలప దర్వాజాలు, మోటర్లు, ఐరన్ గ్రిల్స్ కొనబడును, అమ్మబడును. ✆ 98488 37259.

JOBS

Wanted Delivery Boys License Compul Att. Salary & Incentives Call: 8347000115 To 119 Starwhites Logistics.

Female సేల్స్ ప్రమోటర్స్, Benzcircleలో Home అప్లయన్సెస్ షోరూంకు కావలెను. జీతం: 8 to 12,000, Age: Below 30 Y, Inter. ✆ 73311 73685.

Wanted Marketing Executives , Tally, Accountent with 2Y Exp. Q: Degree. Nunna. ✆ 0866-2854755.

Wanted English Teacher for Classes upto 5th. Salary: 10K - 12K. Whatsapp Biodata/Call 94405 79922. Abhyasa Vidyalayam, Gunadala, VJA.

Leading Digital Education Company Requires Marketing Managers @ Vijayawada. Qua: any Graduation Onrolls Job. CTC -30K, Call: 86883 56788/ mrdhr4@gmail.com

Wanted Female for Table Work in Whole Sale Footwear Shop. Q: Inter/ Degree Deepak Footwear, Hanumanpet, VJA. ✆ 92472 72321.

Wanted English, PS, NS Teachers for High School. Contact: Tummala Ratna Sai Ushodaya School, Gudivada. ✆ 95818 16789.

MBA/ MCA/ B.Tech (All) Accountant/ Admin/ Stores/ Counsellor/ Collection/ Showroom-Exe/ Front Office Sal: 7 to 20K ✆ 0866-6641333.

Wanted Female Receptionist with Degree, ITI (Electrical) 1 Year Experienced or Freshers. Cont: 87901 72501, 97003 33109.

Wanted Accountants with 5+ Yrs Exp in Construction Industry to work in Bhadrachalam, Anuppur (MP), Korba (CG) ★ walk-in from 10 AM - 6 PM @Cis Cons Pvt, Ltd., ★ KP Nagar, Plot No:39, Near Stella College, VJA. ✆ 0866 - 2493399.

Wanted Part / Full time IELTS & PTE Faculty. Qly: Excellent Communications skills in English. ✆ 95333 83853.

Wanted Lady Telecallers for Idea Cellular Ltd. Computer knowledge & Mobile must Interview: 28-08-17, 11-3 PM. ✆ 70959 01689.

Wanted Customer Service Officer in MNC Company. Qly: Inter (or) Degree Min 1 Yr. Exp + Computer Knowledge. ✆ 89777 50666.

మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్స్ రైటింగ్ వర్క్స్ రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారంవారం పేమెంట్స్. Qul: 10th+ VJA. ✆ 79938 21967, 88977 64285.

బ్యాంకు అనుబంధ సంస్థలో పని॥ డేటా ఎంట్రీ అ॥ 10K, సాఫ్ట్‌వేర్ కం.లో H.R Fre./ Exp. 10 to 20K., ఫ్రంట్ ఆఫీస్ - 12K, S/W డెవలపర్స్ M.C.A, B.Tech (All) - 15K, అకౌంటెంట్స్ - 20K, హౌస్ కీపింగ్, సూ॥వై॥ ✆ 95058 38531.

రిటైర్డ్ ఉద్యోగులకు మాత్రమే (M/F) నెలకు: 30 వేలు సంపాదించుకునే అవకాశం. గవర్నమెంట్ / ప్రైవేటు ఉద్యోగులకు (SA సమద్) ✆ 93476 75051/ 96187 36689.

నందిగామలో జాబ్‌చేయుటకు 10th, ఇంటర్, ITI, డిగ్రీ పాస్/ ఫెయిల్ 17 to 28 సం॥లోపు గల యువకులు కావలెను. ఎటువంటి ఫీజు ఉండదు. ✆ 77024 84741.

ఉచిత శిక్షణ & ఉపాధి కేంద్రం: MEPMA ఆధ్వర్యంలో Tally, MS Office, Typing, PD కోర్సులలో ఉచిత శిక్షణ. బెంజిసర్కిల్, విజయవాడ. ✆ 0866 - 6666334, 73311 23828.

శ్రీరామ్ ఫైనాన్షియల్ ప్రోడక్ట్స్ సొల్యూషన్స్ ప్రై.లి. వారికి కృష్ణా జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేయుటకు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు కావలెను. అర్హత: అవసరంలేదు. వయస్సు: 30 సం॥లపైన, జీతం: 5 వేల నుండి 40 వేల వరకు + కమీషన్ + ఇన్సెంటివ్స్ + ఫారిన్ ట్రిప్స్ + గిఫ్ట్స్. పోస్టల్, LIC ఏజంట్లు, వ్యాపారస్థులు, గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగస్థులకు ప్రాధాన్యత. Walk in Monday. ✆ 98498 24080, 98498 06334.

Medplus మెడికల్ షాపులలో Pharmacistగా పనిచేయుటకు D/B Pharmacy చదివినవారు మరియు SSC పాసైనవారు ఫార్మసీ అసిస్టెంట్స్‌గా పనిచేయుటకు ఆసక్తి కలవారు కావలెను. Ph: 8498064201, 7660005077.

1500 లకే డి.టి.పి, ఫొటోషాప్ ఇంటర్‌నెట్ టైపింగ్ కోర్సులు నేర్పించి 10,000/-ల ఉద్యోగం ఇప్పించబడును. Contact: 99851 53399.

VJA సిప్రో బిల్డింగ్ సిస్టమ్స్ ప్రై॥లి నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా MBA (ఫ్రెషర్స్) Exp 2 వీలర్ గలవారు కావలెను. ఆకర్షణీయ జీతం. ✆ 88855 73566.

ప్రముఖ స్లిమ్మింగ్ కంపెనీ విజయవాడ బ్రాంచి కొరకు సేల్స్ కౌన్సిలర్ కావలెను. మంచి జీతం+ ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్. సంప్ర: ✆ 8247207574.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

బీసెంట్‌రోడ్ దగ్గర గల టెక్స్‌టైల్ షోరూమ్‌లో పనిచేయుటకు అనుభవం గల క్యాషియర్ కావలెను. వ: 25 Yr + టైమింగ్స్: 10 AM - 9.30 PM లోకల్ వారు మాత్రమే. ✆ 99661 32223.

ప్రముఖ ఆటోమొబైల్ ఫైనాన్స్ కం.లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ (2 వీలర్, 4 వీలర్ బిజినెస్ కోసం) అ: డిగ్రీ విత్ 2 వీలర్ కలిగి ఉండాలి. సంప్ర: కీర్తి ఫైనాన్స్, 1వ లైను, భావాజీపేట, విజయవాడ-3. సంప్ర: 91330 25777, 92469 22778.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్‌టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

విజయవాడలో ప్రముఖ యాడ్ ఏజన్సీలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి టూవీలర్ కలిగిన 25 సం॥లోపు యువకులు కావలెను. జీతం: 8000 + TA + DA. సం॥ 94914 14477.

MARKETING / SALES

Travancore Ayurveda Urgently Looking for Experienced Marketing Executive, 2 Wheler Must. Ph: 9703577763. Email: info@travancoreayurveda.com

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రో॥యాత్ర లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

కాశీయాత్ర, కాశీ, ప్రయాగ, నైమిశారణ్యం, గయ 9రో॥వ॥భో॥ 6000/- Oct-2 రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, కంచి 8రో॥ 6200/-వ॥భో॥ 7-9&20-9. సత్యసాయి సేవాసమాజ్ 7674806567

అమ్మవారికి వెండి పళ్లెం వితరణ



వెండి పళ్లెం అందుకుంటున్న ఆలయ అర్చకులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: తిరుపతమ్మ అమ్మవారికి ఆదివారం గంపలగూడెం మండలం మల్లెంపాడు గ్రామానికి చెందిన సీహెచ్ సురేష్‌బాబు దంపతులు వెండి పళ్లెంసమర్పించారు. అది ఒక కిలో ఇరవై అయిదు మిల్లీగ్రాములు బరువు ఉందని దాతలు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకుడు మర్రిబోయిన వెంకటరమణ అందుకున్నారు.

ఏయూ ఇద్దరు ఉపరాష్ట్రపతులను ఇచ్చింది

ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు



ఏయూ పూర్వ విద్యార్థుల అమరావతి విభాగం ఫలకంపై సంతకాలు చేస్తున్న ఏయూ ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు, చిత్రంలో కృష్ణా, ఏఎన్‌యూ ఉపకులపతులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం దేశానికి ఇద్దరు ఉపరాష్ట్రపతులను ఇచ్చిందని ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు చెప్పారు. ఆదివారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన ఆంధ్రా విశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల సంఘం అమరావతి విభాగం ప్రారంభ కార్యక్రమంలో ఏయూ, కృష్ణా, ఏఎన్‌యూ ఉపకులపతులు ఆచార్య నాగేశ్వరరావు, ఆచార్య రామకృష్ణారావు, ఆచార్య రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇద్దరు ఉపరాష్ట్రతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, వెంకయ్య నాయుడులను విశ్వవిద్యాలయం అందించిందని, ఈ చరిత్ర దేశంలో మరే విద్యాసంస్థకు లేదన్నారు. 92 ఏళ్ల చరిత్రలో జీఎంఆర్ సంస్థ అధినేత గ్రంధి మల్లికార్జునరావు, సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ వంటి ఎందరో మహానుభావులు ఇక్కడ విద్యనభ్యసించారని చెప్పారు. గత ఏడాది డిసెంబరు17న పూర్వవిద్యార్థుల సమావేశాన్ని నిర్వహించామని ఈ సారి అంతకంటే ఘనంగా లక్ష మంది పూర్వ విద్యార్థులతో వేడుకను నిర్వహించనున్నట్లు చెప్పారు. విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు సర్ సీఆర్ రెడ్డి జయంతి సందర్భంగా భారీగా వేడుక జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న పూర్వ విద్యార్థుల వివరాలను సేకరిస్తున్నామన్నారు. అన్ని ప్రాంతాలలో ఏయూ పూర్వ విద్యార్థుల విభాగాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలోని ఏయూ పూర్వ విద్యార్థులతో ప్రారంభమైన అమరావతి శాఖ భవిష్యత్తులో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఎంతోమంది శాస్త్రవేత్తలు, నాయకులు, పారిశ్రామిక వేత్తలను అందించిన ఏయూ మరింత అభివృద్ధి చెందాలని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రామకృష్ణారావు పేర్కొన్నారు. ఏఎన్‌యూ వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో చదవకపోయినా 33 సంవత్సరాల అనుబంధం ఉందని చెప్పారు. నాకు అన్నం పెట్టిన తల్లి లాంటిదన్నారు. విద్యార్థులు పట్టాలు తీసుకొని బయటకు వెళిపోకుండా విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్తులవాలని కోరారు. పూర్వ విద్యార్థులు స్పందిస్తే విద్యాసంస్థకు పునర్వైభవం వస్తుందని ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఇది మాటలకందని అనుభూతిని కలిగిస్తుందని చెప్పారు. తానూ ఏయూ పూర్వవిద్యార్థిని అయినందుకు చాలా గర్వంగా ఉందని బొమ్మిడాల గ్రూప్ సంస్థ ఛైర్మన్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. పూర్వవిద్యార్థి సంఘాలు మంచి పనులు చేసేందుకు విరాళాలు సేకరించాలని సూచించారు. జువాలజీ అధ్యాపకుడినైనా ఫార్మసీలో పీహెచ్‌డీ చేసేందుకు అనుమతి ఇచ్చిన ఏయూకు ఏఎన్‌యూ రెక్టార్ సాంబశివరావు ధన్యవాదాలు చెప్పారు. ఏయూ పూర్వ విద్యార్థి, జీఎస్‌టీ సంయుక్త కమిషనర్ రవిశంకర్ వస్తుసేవల పన్ను చట్టంపై తెలుగులో రాసిన పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం సమన్వయకర్త రాజేశ్, కన్వీనర్ రామిరెడ్డి పాల్గొన్నారు.

భాషలో స్పష్టత ఉండాలి



మాట్లాడుతున్న ఎన్ఎల్‌పీ మాస్టర్ ట్రైనర్ డాక్టర్ వి.సురేష్ బాబు

పటమట, న్యూస్‌టుడే: మనిషి మాట్లాడే భాషకు, మనసుకు సంబంధం ఉంటుందని, మనసులో స్పష్టత ఉంటేనే భాషలో కూడా స్పష్టత ఉంటుందని ఎన్ఎల్‌పీ మాస్టర్ ట్రైనర్ డాక్టర్ వి.సురేష్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్టు ఫెడరేషన్ (ఏపీఎఫ్) ఆధ్వర్యంలో సైకాలజిస్టులు, ఉపాధ్యాయులకు ఒక రోజు ఎన్ఎల్‌పీ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని పటమటలోని త్రివేణి మహిళా కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు, యువకులు, మహిళలు ఏ రంగంలో పనిచేస్తున్నా, ఆ రంగంలో ఉన్నత లక్ష్యాన్ని సాధించేందుకు ఎన్ఎల్‌పీ ఒక అద్భుతమైన ప్రక్రియ అన్నారు. మనిషి తాను ఉన్న రంగంలో ఉన్నత లక్ష్యాన్ని సాధించాలంటే ఆ లక్ష్యానికి సంబంధించిన అన్ని అంశాలు స్పష్టంగా ఉండాలన్నారు. ఆ స్పష్టత భాష, చూపు, వినడం ద్వారా మనసును ఏ విధంగా ప్రేరేపించవచ్చో వివరించారు. కార్యక్రమంలో ఏపీఎఫ్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ టైటస్ పాల్, ప్రత్యూష సుబ్బారావు, ఎం.ఎం.ముఖర్జీ, మోటూరి రాణి, సోమయాజులు, విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్ అసోసియేషన్ ప్రతినిధి చంద్ర సరళ, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు, సైకాలజిస్టులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్ పోటీలకు జిల్లా జట్లు



రాష్ట్ర స్కూల్ గేమ్స్ రైఫిల్ షూటింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రైఫిల్ షూటింగ్‌లో పాల్గొనే జిల్లా జట్లను ఆదివారం హనుమాన్‌పేటలోని గోకరాజు లైలా గంగరాజు రైఫిల్ షూటింగ్ రేంజ్‌లో ఎంపిక పోటీలు జరిగాయి. జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య(అండర్-14, 17) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో పలువురు క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో నుంచి ప్రతిభగల క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశామని ఆ సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి కె.శకుంతలాదేవి తెలిపారు. ఎంపికైన జిల్లా అండర్-14 బాలబాలికల జట్లు కడపలో, అండర్-17 బాలబాలికల జట్లు అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ సమాఖ్య రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారుల వివరాలు ఇలా ఉన్నాయి.

❖ అండర్-14 బాలుర విభాగంలో ఆర్.అర్చల్ సింగ్ (శ్రీశారదా రామకృష్ణ విద్యాలయం, విజయవాడ), ఎ.హర్షవర్ధన్ (కృష్ణవేణి ఆంగ్లమాధ్యమ పాఠశాల, విజయవాడ), ఆర్.మహేష్ (నవోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల, విజయవాడ), బాలికల విభాగంలో జీతూ కౌర్ (శ్రీశారదా రామకృష్ణ విద్యాలయం, విజయవాడ)లు ఎంపికయ్యారు.

❖ అండర్-17 బాలుర విభాగంలో ఎం.ఉమామహేష్, కేపీవీ శ్రీకర్(ఎన్ఎస్ఎం స్కూల్, విజయవాడ), ఎ.చరణ్‌తేజ (శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్, విజయవాడ), బాలికల విభాగంలో ఎస్కే చిన్ని(సెయింట్ ఆన్స్ స్కూల్, నూజివీడు), బి.పూజితాకీర్తి (భాష్యం స్కూల్, విజయవాడ), జె.స్రవంతి (నారాయణ స్కూల్, విజయవాడ)లు ఎంపికయ్యారు.

క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు వాయిదా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో నిర్వహించాల్సిన జిల్లా అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు అకాల వర్షం కారణంగా వాయిదా వేశామని ఆ సంఘం కార్యదర్శి ఎ.యల్లారావు తెలిపారు. తిరిగి ఈ ఎంపిక పోటీలు వచ్చే నెల 2వ తేదీన ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో నిర్వహిస్తామన్నారు. ఎంపిక పోటీల సమయంలో వయసు ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు తెల్లటి క్రీడా దుస్తులు, సొంత కిట్, బంతితో హాజరవ్వాలని సూచించారు.

పామాయిల్ లారీ స్వాధీనం



క్యానులో పదార్థం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: కానూరు నుంచి శ్రీకాకుళం వెళ్లాల్సిన పామాయిల్ లోడు రూటు మారి జగ్గయ్యపేటకు వెళ్తున్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నం రింగు సెంటర్ వద్ద పోలీసులు వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఇబ్రహీంపట్నం రింగు సెంటర్ వద్ద విధుల్లో ఉన్న పోలీసులు వేగంగా వెళ్తున్న వాహనాన్ని గమనించి ఆపమన్నారు. డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. వెంటనే ఆ వాహనాన్ని వెంబడించిన పోలీసులు దగ్గరలోనే ఆపి అందులో సరకును పరిశీలించారు. డ్రైవర్‌ని ప్రశ్నించగా నెయ్యిని జగ్గయ్యపేట తీసుకెళ్తున్నామని సమాధానమిచ్చాడు. బిల్లులో మాత్రం వివరాలు మరోలా ఉన్నాయి. 5280 కేజీల పామాయిల్ కానూరు నుంచి శ్రీకాకుళం వెళ్తున్నట్లు కంప్యూటర్ బిల్లు ఉంది. నెయ్యిని జగ్గయ్యపేట తరలిస్తున్నామని డ్రైవర్ చెప్పడం.. బిల్లులో మాత్రం పామాయిల్ అని ఉండటంతో అనుమానం వచ్చిన పోలీసులు వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆహార భద్రత అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం సాయంత్రం వారు వచ్చి వాహనంతో పాటు అందులోని సరకును స్వాధీనం చేసుకున్నారు. సరకును పరీక్షించిన అనంతరం ఆధారాలతో కేసు నమోదు చేస్తామని సీఐ చవాన్ తెలిపారు.

సైబర్ మోసానికి గురైన సచివాలయ ఉన్నతాధికారి

పెనమలూరు, న్యూస్‌టుడే : సైబర్ మోసగాళ్ల బాధితుల జాబితాలో రాష్ట్ర సచివాలయ ఐటీ విభాగం ఉన్నతాధికారి చేరిపోయారు. అతని ఖాతా నుంచి ఏకంగా విదేశీ నగదు యూరోల రూపంలో దాదాపు 80 వేల వరకు మోసగాళ్లు లాగేయడంతో బాధితుడు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూసపాటి వేణుగోపాల్ కానూరు సిరినగర్ సమీపంలోని తులసీనగర్‌లో నివసిస్తుంటారు. అతను రాష్ట్ర సచివాలయంలో ఐటీ విభాగం ఉన్నతాధికారిగా పనిచేస్తున్నారు. అతనికి యాక్సిస్ బ్యాంకులో ఖాతాతోపాటు క్రెడిట్ కార్డు కూడా ఉంది. ఈనెల 24న వేణుగోపాల్ సెల్‌ఫోన్‌కు ఓ సంక్షిప్త సందేశం వచ్చింది. అతని క్రెడిట్ కార్డు ఖాతా నుంచి యూరోల రూపంలో 1110 యూరోలు (దాదాపు రూ.80 వేలు) తన ప్రమేయం లేకుండా డ్రా అయినట్లు గుర్తించారు. వెంటనే బ్యాంకు అధికారులకు సమాచారం అందించి ఖాతాను స్తంభింపజేశారు. ఈ మేరకు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఖాతా నుంచి ఈ నగదు రుంబోమర్చంట్ అనే సంస్థ ఖాతాకు మళ్లినట్లు, ఈ సంస్థ స్పెయిన్‌లో ఉన్నట్లు పోలీసులు ఆరా తీయగా తేలింది.

25 మంది సీపీవోలను ఎంపిక చేస్తున్నాం

ఎస్పీ త్రిపాఠి వెల్లడి



మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జిల్లాలో 25 మందిని కమ్యూనిటీ పోలీసింగ్ అధికారులుగా ఎంపిక చేసి వారి సేవలను నిమజ్జనం కార్యక్రమాల్లో వినియోగించుకోనున్నట్లు ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి చెప్పారు. వినాయక నిమజ్జన సందర్భంగా కమ్యూనిటీ పోలీసింగ్ విధానం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుందని ప్రజలు, పోలీస్ భాగస్వామ్యంతో నిర్వహించే కమ్యూనిటీ పోలీసింగ్ విధానాన్ని నిమజ్జన కార్యక్రమం ద్వారా విజయవంతం చేస్తామన్నారు. పోలీసులు నిర్వహించే విధుల్లో కొన్నింటిని ప్రజల నుంచి సేవ రూపంలో తీసుకునే ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తామన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ అధికారుల(సీపీవో) ద్వారా స్థానిక సమాచారం అదనంగా సమకూరే అవకాశాలుంటాయన్నారు. పోలీస్ శాఖ ప్రజలతో మమేకం కావడానికి కమ్యూనిటీ పోలీస్ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రజా భాగస్వామ్యంతో చేపట్టే పనులు తప్పకుండా విజయవంతం అవుతాయని భవిష్యత్‌లో కూడా సీపీవోల సేవలు స్వీకరిస్తామని తెలిపారు.

విద్యార్థినిని వేధిస్తున్న ముగ్గురిపై కేసు

యనమలకుదురు(పెనమలూరు), న్యూస్‌టుడే: తొమ్మిదో తరగతి విద్యార్థినిని వేధిస్తున్న ఇద్దరు యువకులతోపాటు అందుకు వత్తాసుపలుకుతున్న వారి తండ్రిపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యనమలకుదురు అంబేడ్కర్‌నగర్ ప్రాంతంలో నివసించే ఓబాలిక నగరంలోని ఓ పాఠశాలలో తొమ్మితో తరగతి చదువుతోంది. ఈమె పాఠశాలకు వెళ్లి వచ్చే సమయంలో అదే గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ఆమె వెనుక వస్తూ పాటలు పాడడం, అసభ్యంగా మాట్లాడడం చేస్తున్నారు. వీరి వేధింపులు భరించలేని ఆమె పాఠశాలకు వెళ్లడం కొన్నాళ్లగా మానేసింది. ఈ విషయాన్ని కుటుంబ పెద్దలకు తెలుపగా ఆమె తండ్రి.. వేధిస్తున్న ఇద్దరు అన్నదమ్ములను ప్రశ్నించడంతో వివాదం జరిగింది. అన్నదమ్ములతో పాటు వారి తండ్రి శ్రీను ఆ బాలిక తండ్రిని బెదిరించడంతో ఆదివారం అతను పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఇద్దరు అన్నదమ్ములతోపాటు వారి తండ్రి శ్రీను పైనా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 84, రిటైల్ ధర - 99, చికెన్ విత్ స్కిన్ -139, చికెన్ స్కిన్‌లెస్ - 163

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 91, 99, 110 చికెన్ విత్ స్కిన్- 176, చికెన్ స్కిన్‌లెస్- 186

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పీ

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: మంగినపూడి బీచ్ వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఏఎస్పీ సాయికృష్ణ పరిశీలించారు. ఆదివారం బీచ్‌ను సందర్శించిన ఆయన నిమజ్జనానికి అవసరమైన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఎస్పీ ఆదేశాల మేరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగనీయకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అక్కడ ఉన్న పోలీస్ అధికారులతో సమీక్షించారు. ప్రాథమిక చికిత్స కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు గజ ఈతగాళ్లను కూడా నియమించామన్నారు. నిమజ్జనానికి వచ్చేందుకు తిరిగి వెళ్లేందుకు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



బీచ్ వద్ద ఏర్పాట్లపై ఆరా తీస్తున్న ఏఎస్పీ సాయికృష్ణ

'గిడుగు జయంతిని అధికారికంగా నిర్వహించాలి'

కృష్ణలంక, న్యూస్‌టుడే: వాడుక భాష జాతి జనుల జీవన భాష అని ఎలుగెత్తి చాటిన వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలు కావడం లేదని, అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాలని రాష్ట్ర భాషోద్యమ సంస్థ గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, అధ్యక్షుడు కొండయ్యలు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి తరహాలో గిడుగు జయంతిని కూడా నిర్వహించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. అదే విధంగా తెలుగు పీఠాన్ని, తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రి ప్రకాశ్ జావ్‌దేకర్, భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడులను కోరనున్నట్లు చెప్పారు. త్వరలో దిల్లీ వెళ్లి తెలుగుపీఠం, విశ్వవిద్యాలయాలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గం పరిధిలోని తిరువూరు, గంపలగూడెం మండలాల్లో యథేచ్ఛగా జరుగుతున్న ఇసుక అక్రమ తరలింపు వ్యవహారాన్ని పలువురు యువకులు ఫొటోలు, వివరాలతో కలెక్టర్ వాట్సాప్ నంబరుకు పోస్టు చేశారు. స్పందించిన ఆయన కట్టడి చేయాలని ఆదేశిస్తూ ప్రత్యేక బృందాన్ని నియమించారు. తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయటంతో పాటు ఇసుక నిల్వలను సీజ్ చేశారు.

జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన త్రిపాఠి పోలీస్‌శాఖ పరంగా ప్రజలకు మెరుగైన సేవలందించటానికి ఫేస్‌బుక్‌తో పాటు వాట్సాప్ నంబరును ప్రారంభించారు. మారుమూల పల్లెల్లో ఏం జరిగినా తక్షణం ఎస్పీ వాట్సాప్ నంబరుకు ప్రజలు సమాచారం అందిస్తున్నారు. ఫలితంగా సేవల్లో పారదర్శకత, క్షేత్రస్థాయి అధికారుల్లో బాధ్యత పెరిగింది.

గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత, విద్యార్థులు తమ పరిధిలో నెలకొన్న సమస్యలను ఫొటోలు తీసి అధికారుల వాట్సాప్ నంబరుకు పంపిస్తున్నారు. ఫలితంగా నిధుల ప్రమేయం లేని సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి నోచుకుంటున్నాయి.



వాట్సాప్.. వారధి

సమస్యల పరిష్కార వేదికగా సామాజిక మాధ్యమం

అందిపుచ్చుకుంటున్న యువత

తిరువూరు, న్యూస్‌టుడే

నేడు చరవాణి నిత్యావసరంగా మారింది. ఈక్రమంలో కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులతో సహా గ్రామీణులు 'వాట్సాప్'ను అనూహ్యమైన రీతిలో అందిపుచ్చుకుంటున్నారు. వాట్సాప్ బృందాలతో అమ అనుబంధాలు, ఆకాంక్షలు, విద్య, ఉద్యోగ సమాచారాలను పంచుకుంటున్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో 94 లక్షల జనాభాలో 30 శాతం మందికి పైగా ప్రజలు వాట్సాప్ వినియోగిస్తున్నట్లు అంచనా. సమాజంలో కీలకమైన యువత వాట్సాప్ వినియోగంలో ముందంజలో ఉంది.


అందిపుచ్చుకుంటున్న యువత : నూతన రాజధాని ప్రాంతంలో యువకులకు వాట్సాప్ వినియోగం వరంలా మారిందనడంలో సందేహం లేదు. నూతన ఉద్యోగాల నియామకాల కోసం ప్రభుత్వం ప్రకటనలు జారీ చేసిన మరుక్షణమే వాటి సమాచారాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని తమ స్నేహితులకు చేర్చడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. యువకులు బృందాలుగా ఏర్పడి తమ ఆశయాలు, అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో ముందుంటున్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన పరిజ్ఞానాన్ని యువకులు తమలో తాము పంచుకొనేలా వాట్సాప్ బృందాలతో ఉద్యోగ సాధనలో అండగా నిలుస్తోంది. యువ ఉద్యోగులు సైతం తమ విజయానికి దోహదం చేసిన అంశాలకు సంబంధించిన సలహాలు, సూచనలను వాట్సాప్‌లో పోస్టు చేస్తూ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక విషయాలను సైతం చర్చించుకునేందుకు దీనిపై ఎక్కువగా ఆధారపడుతున్నారు.


ఈనాడు వాట్సాప్‌కు వచ్చిన సమస్య


పరిష్కారం అనంతరం ఇలా..

నలుగురితో పంచుకుంటూ.. : ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు వాట్సాప్ సమూహాలుగా ఏర్పడి ప్రతి సమాచారాన్ని వేగవంతంగా తోటివారికి చేరవేస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు, ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం వాట్సాప్ బృందాల్లో క్షణాల్లో ప్రత్యక్షమవుతోంది. ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియకు సంబంధించి వాట్సాప్‌లో పెద్ద చర్చే నడిచింది. ఉపాధ్యాయులు ఎక్కడ పోస్టింగ్ వచ్చిందనే వివరాలకు సంబంధించిన సమాచారాన్ని చేరవేయటానికి వాట్సాప్‌ను వినియోగించుకున్నారు. అలాగే మండలాల వారీగా ఉపాధ్యాయులు వాట్సాప్ గ్రూపులను ఏర్పాటుచేసి అందులో అధికారులు, పాత్రికేయులను చేర్చి నిత్యం జరిగే కార్యక్రమాల వివరాలను తెలియజేస్తున్నారు. ఒక్కో ఉపాధ్యాయ వాట్సాప్ గ్రూపులో 200 మందికి పైగా సభ్యులుగా ఉంటున్నారు. తమ సమస్యలతో పాటు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను సైతం అధికారుల దృష్టికి తీసుకెళ్లటానికి వేదికగా చేసుకున్నారు. చిన్నారుల కృత్యాలు, రూపొందించిన బోధనోపకరణాలు, ఆయా కార్యక్రమాలను నలుగురితో పంచుకుంటున్నారు.

ఆదర్శంగా అధికారులు : వాట్సాప్ వేదికగా వచ్చే సమస్యలను పరిష్కరించటంలో అధికార యంత్రాంగం ఆసక్తి చూపుతోంది. సామాజిక బాధ్యతగా విధి నిర్వహణలో పారదర్శక పాలన అందించే లక్ష్యంతో జిల్లా స్థాయి అధికారులు వాట్సాప్‌ను ఉపయోగిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, పురపాలక, విద్యాశాఖ, మండల పరిషత్ అధికారులు వాట్సాప్ నంబరును ప్రారంభించి సమస్యలుంటే తెలియజేయాలంటూ ప్రజలకు చేరువవుతున్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుంటూ చర్యలు చేపడుతూ యంత్రాంగంపై నమ్మకం కల్పిస్తున్నారు. ప్రతి చిన్న విషయం క్షణాల్లో ఉన్నతాధికారులకు చేరుతుండటంతో మండలస్థాయి అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.


55% 3:07 PM
Collector Laksh...
today at 3:02 PM

4:26 PM

నమస్తే సర్.. కృష్ణాజిల్లా తిరువూరులో ఇసుక అక్రమ రవాణా ఇంకా కొనసాగుతూనే ఉంది సర్.. తిరువూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున ఇసుక నిల్వ చేసి సమీపంలోని తెలంగాణకు తరలిస్తున్నారు సర్.. దీనికి సంబంధించిన వివరాలను తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.. ఆధారాలు ఇవీ సర్.. 4:26 PM

ఇసుక నిల్వలకు సంబంధించిన ఫోటోలు కూడా తమరికి పంపించాను సర్.. 4:27 PM

1.Vellanki estates back side
2.chinthala colony
3.mother Teresa statue front road
4.bypass road Basha Shed
5.gajula maalapalli
6.vinayak temple daggara
7.janmabhoomi road 4:28 PM

Informed rdo to take immediate action 10:16 PM

ధన్యవాదాలు సర్ తమరికి 10:37 PM

ఇటీవల కలెక్టర్ చరవాణి వాట్సాప్‌కు ఇసుక అక్రమ నిల్వలపై చేసిన ఫిర్యాదు

సమస్యల పరిష్కారానికి వేదికలా.. వాట్సాప్ సమస్యల పరిష్కారానికి వేదికలా మారి గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలకు అండగా నిలుస్తోంది. గ్రామాల్లో తాము నిత్యం ఎదుర్కొనే సమస్యలను వాట్సాప్ ద్వారా చిత్రాలతో అధికారుల ముంగిటకు తీసుకువెళ్తుండటంతో ఊహించని స్పందన వస్తోంది. గ్రామీణులు తమ సమస్యలను వాట్సాప్ ద్వారా పంపిస్తున్న తీరు అధికారులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మారుమూల ప్రాంతాల్లో కనీస పరిజ్ఞానం లేని వ్యక్తులు సైతం వాట్సాప్ సమూహాల్లో సభ్యులుగా కన్పిస్తూ తాము ఎదుర్కొనే సమస్యలపై స్పందిస్తున్న తీరు అధికార, ప్రజా ప్రతినిధులను ఆలోచింపజేస్తోంది. కొందరు వాట్సాప్‌ను వేదికగా చేసుకుని పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకువస్తున్న సమస్యలకు యంత్రాంగం సైతం స్పందిస్తోంది.

మంచికి మాత్రమే వినియోగించాలి



వాట్సాప్ వినియోగం ప్రజలకు మేలు చేసేలా చేయాలి తప్ప అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా, మతాలను కించపర్చేలా పోస్టులు చేసినా చట్టాలు కఠినంగా ఉన్న నేపథ్యంలో నేరంగా పరిగణించాల్సి ఉంటుంది. వాట్సాప్ సమూహాల నిర్వాహకులు సైతం పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలి. యువత తమ భవిష్యత్తు అవసరాలు, సామాజిక సేవలు, సమస్యలు, పరిష్కారాలు, ప్రజలను, అధికారులను అప్రమత్తం చేసేవిధంగా ఉపయోగించుకోవాలి.

- సురేశ్, ఎస్సై, తిరువూరు

సమస్యల పరిష్కారానికి దోహదం



మా ప్రాంతంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వాట్సాప్ దోహదం చేస్తోంది. వాట్సాప్ నంబర్ల ద్వారా దినపత్రికల్లో ప్రచురించిన సమస్యలు అధికారుల దృష్టికి వెళ్తున్నాయి. ముఖ్యంగా సమస్యల పరిష్కారంలో వాట్సాప్ వేదికగా మారింది.

- కాలసాని గోపాలనాగేశ్వరరావు, తిరువూరు



అప్రమత్తతే ప్రాణరక్ష!

న్యూస్‌టుడే - గూడూరు గ్రామీణం

జిల్లా వ్యాప్తంగా అన్నదాతలు ఖరీఫ్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాలో 3.28 లక్షల సాధారణ సాగు విస్తీర్ణం ఉండగా 2.35 లక్షల హెక్టార్లలో వరిసాగవుతుంది. సాగునీరు అందని శివారు ప్రాంతాల రైతులు ప్రస్తుతం నాట్లు వేస్తుండగా, ముందస్తుగా నాట్లు వేసిన పొలాల్లో కలుపుతీత, వివిధ తెగుళ్ల నివారణకు పురుగు మందులు పిచికారీ చేసే పనులు చేపడుతున్నారు. తెగుళ్లతో పంట నష్టపోవాల్సి వస్తుందనే ఆందోళనతో రైతులు అధిక దిగుబడులే లక్ష్యంగా విచ్చలవిడిగా పురుగు మందులు వినియోగిస్తున్నారు. అవగాహన లేకపోవడంతో ఒకరిని చూసి మరొకరు అవసరం లేకపోయినా విపరీతంగా పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు. ఈ సమయంలో కొంత మంది తగు జాగ్రత్తలు తీసుకోకుండా ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. మందుల పిచికారీ చేసేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించకపోతే పంటను నష్టపోవడంతోపాటు ప్రాణాపాయానికి గురికావాల్సి వస్తుందని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు. పురుగు మందుల పిచికారీ క్రమంలో రైతులు రెండు, మూడు రకాల పురుగు మందులను కలిపి అధికారుల సూచనలు లేకుండా పిచికారీ చేసి ప్రమాదాల బారిన పడుతున్న సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి.



అప్రమత్తత లేకుంటే హానికరం...

పురుగు మందుల పిచికారీ సమయంలో రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. నేరుగా మందు ప్రభావానికి గురయితే ప్రాణాంతకం కావచ్చు. ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నా పరోక్షంగా క్యాన్సర్, గుండె జబ్బులు, కళ్లు తిరగడం, వాంతులు కావడం, కాలేయం, నరాలకు సంబంధించిన వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంటుంది. పిచికారీ చేసే వ్యక్తే కాకుండా మందుల వాడకం వల్ల వాటి అవశేషాలు పంటలపై చాలా కాలం ఉండి వాటిని వినియోగించే వారుకూడా రుగ్మతలకు గురికావాల్సి వస్తోంది. శిశు మరణాలకు కూడా ఇది కారణమవుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విచక్షణ రహితంగా మందుల వినియోగంతో పర్యావరణం కలుషితమవడంతోపాటు కాలక్రమంలో పురుగులు ఈ మందులను తట్టుకునే శక్తిని పెంపొందించుకుంటున్నాయి. దీంతో రైతులు అధిక మోతాదులో మందులు వినియోగించాల్సి వస్తోంది. అందువల్ల మందుల పిచికారీ సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ, అవసరం మేరకు మాత్రమే వినియోగించాలి. అధికారుల సూచనలు తీసుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది. ఏ మందులు, ఏ మోతాదులో వాడాలో తెలుసుకొంటే పెట్టుబడి వ్యయం తగ్గడంతోపాటు రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.



అధిక వాడకం పంటలకూ నష్టమే

పురుగులు, తెగుళ్లు, కలుపు నివారణకు వాడే మందులను సిఫారసు చేసిన మోతాదుకు మించిగాని, రెండు అంతకంటే ఎక్కువ మందులను కలిపిగాని పిచికారీ చేయడాన్ని 'ఫైటోటాక్సిసిటీ' అంటారు. కొన్నిసార్లు మిశ్రమ మందులు కలిపి పిచికారీచేస్తే పంటపై ఉన్న తెగుళ్లు, పురుగులు పోవడం మాటేమోగానీ పంటను కోల్పోవాల్సి వస్తుంది. ఇలా ఎక్కువ మోతాదులో పురుగు మందులు వాడిన కారణంగా మొక్కలపై పలు లక్షణాలు కనిపిస్తాయి. లేత ఆకులపై లక్షణాలు గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.



ఇవీ లక్షణాలు...

- కొన్ని రకాల క్రిమి సంహారక మందులను మొక్కలపై పిచికారీ చేసిన తరువాత ఆకుల చివర్లుగానీ అంచులుగానీ మాడిపోతాయి. ఇది ఆకులపై మచ్చల మాదిరిగా ఏర్పడి కొంతవరకు, లేదా ఆకు అంతా మాడిపోవడాన్ని గమనించవచ్చు. ఒక్కోసారి మొక్క పెరుగుదల కూడా ఆగిపోవచ్చు. దీంతోపాటు మొక్కలోని వివిధ భాగాల్లో కణజాలం చనిపోయి, తెగులు సోకినప్పుడు వచ్చే విధంగా తుప్పురంగు మచ్చలు ఏర్పడతాయి.
- పలు రకాల క్రిమి సంహారక మందులను పిచికారీ చేసిన తరువాత ఆకులపై పసుపు రంగు మచ్చలుగాని, ఆకు చివర్లు ఎండిపోవటంగాని జరుగుతుంది. కొన్నిసార్లు ఆకు అంతా పండిపోతుంది. ఆకులు ముడుచుకుపోవడం లేదా ఆకులపై బొబ్బలుగా రావడం, కప్పు మాదిరిగా అంచుల నుంచి పైకి ముడుచుకుని పోవడం వంటి లక్షణాలు గుర్తించవచ్చు. పెరుగుదల లోపించి మొక్కలు గిడసబారిపోతాయి.

- ఇటీవల ఖమ్మం జిల్లాలో ఓరైతు పొలంలో పురుగు మందు పిచికారీ చేస్తూ స్పృహతప్పి పడిపోయాడు. ఆసుపత్రికి తీసుకెళ్తే అప్పటికే మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు.
- పెడన మండలం చేవెండ్ర పంచాయతీ ప్రాంతానికి చెందిన అర్జునరావు అనే వ్యక్తి ఒక రైతుకు చెందిన పొలంలో మోతాదుకు మించి పురుగు మందు పిచికారీ చేసిన క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గుడ్లవల్లేరులో ఓ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించగా ప్రాణాపాయం తప్పినా, వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చింది. బందరు, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను... ఇలా పలు మండలాల్లో ప్రతి పంట సమయంలోనూ పురుగు మందులు పిచికారీ చేస్తూ అస్వస్థతకు గురవుతున్న సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇటువంటివి గత ఆరునెలల కాలంలో బందరులోని జిల్లా ఆసుపత్రిలో 20 కేసులు నమోదయ్యాయి. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో ఇంతకన్నా ఎక్కువ కేసులు నమోదవుతున్నాయి. పరోక్షంగా అనేక రుగ్మతల బారిన పడటంతోపాటు కొన్ని సమయాల్లో ప్రాణాలను కోల్పోతున్నారు. అలవాటైన పనేకదా అనే అలసత్వం ప్రదర్శించకుండా అన్నదాతలు జాగ్రత్తలు పాటిస్తే మేలు.



నివారణ ఇలా...

- క్రిమిసంహారక మందుల మిశ్రమాలను పురుగులు, తెగుళ్ల నివారణకు ఒకేసారి పొలంలో వాడాల్సివస్తే ప్రాథమికంగా వాటిని కలిపి కొన్ని మొక్కలపై 3-4 రోజుల వ్యవధిలో 3-4సార్లు పిచికారీ చేసి వాటి దుష్ప్రభావాలను పరిశీలించాలి. ఒకవేళ ఉంటే 18-72 గంటల్లో బయట పడతాయి.
- అధిక ఉష్ణోగ్రత, సూర్యరశ్మి తీవ్రత ఉన్న సమయంలో, తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు, నీటి ఎద్దడి సమయంలో క్రిమి సంహారక మందులు పిచికారీ చేయరాదు.
- అరుకు మందుల పిచికారీకన్నా నీటిలో కరిగిపోయే పొడిమందుల పిచికారీ సురక్షితం. కానీ పిచికారీ చేసే సమయంలో పొడి ట్యాంకు కింది భాగంలో చేరకుండా తరచూ కలిపేందుకు అవకాశం ఉండే స్ప్రేయర్లను వినియోగించాలి.

ఈ జాగ్రత్తలు తప్పనసరి..

- మందులు పిచికారీ చేసే సమయంలో శరీరంపై పడకుండా పూర్తిగా కప్పి ఉంచే రక్షణ దుస్తులు ధరించాలి. ముఖానికి మాస్క్, చేతులకి గ్లౌజ్‌లు ధరించాలి.
- పిచికారీ సమయంలో పొగ తాగడం, నీరు తాగడం, తినడంగానీ చేయరాదు.
- మందులు పిచికారీ చేసేముందు దానికోసం వాడే స్ప్రేయర్లు సక్రమంగా ఉన్నాయో లేదో గమనించాలి.
- మందులను కలిపే సమయంలో చేతులతో కాకుండా కర్రను వినియోగించాలి.
- ఆహార పదార్థాలతోపాటు కీటకనాశిని మందులను రవాణా చేయకూడదు.
- పురుగు మందుల డబ్బాలను పిల్లలకు అందకుండా వాటికి కేటాయించిన గదిలో భద్రపరిచి గదికి తాళం వేయాలి.
- పురుగు మందులు వినియోగించే ముందు వాటిపైగల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.
- గాలివీచే దిశలోనే మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలి.
- స్ప్రేయర్ నాజిల్‌ను శుభ్రపరిచేటప్పుడు నోటితో గాలి ఊదకూడదు.
- ప్రమాదవశాత్తు మందు కళ్లలో పడితే వెంటనే శుభ్రమైన నీటితో శుభ్రం చేసుకోవాలి
- కీటకనాశిని మందుడబ్బాలను ఖాళీ అయిన వెంటనే గొయ్యిలో వేసి తగులబెట్టాలి. ఇతర అవసరాలకు వాటిని వినియోగించరాదు.
- పిచికారీ పూర్తయిన వెంటనే స్నానం చేసి దుస్తులను శుభ్రపరచుకోవాలి.
- ప్రమాదవశాత్తు విషప్రభావానికి గురయితే ప్రాథమిక చికిత్స అందించి, వెంటనే వైద్యుని వద్దకు తీసుకువెళ్లాలి.
- పిచికారీ పూర్తయిన తరువాత స్ప్రేయర్ల ట్యాంకు బయటా, లోపల శుభ్రంగా కడిగి వాటి భాగాలకు ఇంజిన్ ఆయిల్ పట్టించి జాగ్రత్తపరచుకోవాలి.



అవగాహన అవసరం



విచ్చలవిడి పురుగు మందుల వాడకం కారణంగా క్రిమి సంహారకశక్తి ఎక్కువగా ఉన్న మందులు మార్కెట్లోకి వస్తున్నాయి. తగిన జాగ్రత్తలు పాటించకుండా వాటిని పిచికారీ చేస్తే ప్రమాదాల బారిన పడాల్సి వస్తుంది. పొడి రూపంలో ఉన్న తెగుళ్ల మందును, అరుకు రూపంలో ఉన్న మందులను కలిపి వినియోగించరాదు. ఒకే రూపంలోని మందులను మాత్రమే కలపాలి. క్రిమి సంహారక మందులతో ఎరువులను కలిపి పిచికారీ చేయకూడదు. దీనిపై సదస్సులు నిర్వహించి అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులు అవగాహనతో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

- వసంతభాను, సీనియర్ శాస్త్రవేత్త

రైతులకు అవగాహన కల్పించాలి...



పురుగుమందుల వాడకం గురించి రైతులకు అధికారులు అవగాహన కల్పించడం తక్కువే. ఎప్పుడైనా తెగుళ్ల ఉధృతమైతే శాస్త్రవేత్తలు, అధికారులు వచ్చి మందులు కొట్టాలంటూ హడావిడి చేస్తారు. మిగిలిన సమయాల్లో పురుగు మందుల కంపెనీ వాళ్లే వచ్చి వారి మందులపై ప్రచారం చేస్తూ, ఎలా వినియోగించాలో వివరిస్తుంటారు. అధికారులు కూడా స్పందించి తగిన సమయంలో రైతులకు అవగాహన కల్పిస్తే ఉపయుక్తంగా ఉంటుంది.

- చీడేపూడి ఏడుకొండలు, మల్లవోలు


ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోతుంది



పొలాల్లో పురుగు మందు పిచికారీ చేసేటప్పుడు రైతులు ముఖానికి మాస్క్ ధరించకపోతే... శ్వాస తీసుకోవడం ద్వారా ఆ ద్వారణం నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోతుంది. ఇది ఆ వ్యక్తికి చాలా ప్రమాదకరం. ఒక్కోసారి ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. ప్రాణాపాయం తప్పినా అది ఆరోగ్యం తీవ్ర ప్రభావం చూపుతుంది. రైతులు అవగాహన పెంచుకుని తగు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. ముఖానికి మాస్క్, చేతులకు గ్లౌజ్‌లు తప్పనిసరిగా ధరించాలి.

- జయకుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, మచిలీపట్నం

జిల్లాలో నిరక్షరాస్యత నిర్మూలనకు చిట్టి గురువులు రానున్నారు. ఇందుకు వయోజన విద్యా (అక్షర కృష్ణ) శాఖ శ్రీకారం చుట్టింది. అక్షరాస్యతలో రాష్ట్రంలోనే జిల్లా ముందంజలో ఉన్నప్పటికీ నూరుశాతం లక్ష్యసాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. విజయనగరం జిల్లాలో ఈ తరహా కార్యక్రమం విజయవంతం కావడంతో ఇప్పుడు ఈ జిల్లాలోనూ అమలు చేయాలని నిర్ణయించింది. విద్యార్థులను సర్వే చేయడం ద్వారా వారి తల్లిదండ్రుల్లో నిరక్షరాస్యులు ఎవరైనా ఉన్నారనే వివరాలు సేకరించనున్నారు. తదుపరి ఆయా పిల్లలతోనే వారి తల్లిదండ్రులకు చదువు చెప్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నారు.



అక్షర కృష్ణలో చిట్టి గురువులు!

న్యూస్‌టుడే - పెడన గ్రామీణం

చిట్టి గురువుల కార్యక్రమం అమలుకు అక్షర కృష్ణ సూపర్‌వైజర్లు మండలానికి ఒక్కో పాఠశాల చొప్పున ఎంపిక చేసుకుని, ఆ ప్రాంతంలో నిరక్షరాస్యుల జాబితా రూపొందించనున్నారు. తొలుతగా 8, 9 తరగతుల విద్యార్థులను తీసుకుని వారి తల్లిదండ్రుల అక్షరాస్యత వివరాలు సేకరించనున్నారు. మండల కేంద్రం కాకుండా, ఆ మండలంలో ప్రధానంగా ఉన్న గ్రామాన్ని ఎంపిక చేయనున్నారు.. నిరక్షరాస్యులు ఉంటే ఆయా విద్యార్థులతో వారి తల్లిదండ్రులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళిక రూపొందించారు. దీనికి సంబంధించిన సర్వే కోసం జిల్లాలో ఎనిమిది మంది సూపర్‌వైజర్లు నియమితులయ్యారు. బందరు డివిజన్లో ఇద్దరు, విజయవాడ డివిజన్లో ఇద్దరు, గుడివాడ డివిజన్లో ఒక్కరు, నూజివీడు డివిజన్లో ముగ్గురు చొప్పున సూపర్‌వైజర్లు పని చేస్తున్నారు. విజయనగరం జిల్లాలో ఈ తరహా కార్యక్రమం విజయవంతం కావటంతో ఇప్పుడు కృష్ణా జిల్లాలో చేపట్టారు. సర్వే పూర్తయిన తరువాత అవసరమైన మేరకు పుస్తకాలు సిద్ధం చేయనున్నారు.

అక్షరాస్యత పెంచాలని... : జిల్లా 74 శాతం అక్షరాస్యత సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంది. జిల్లా అక్షరాస్యత శాతం అధికంగా ఉండటంతో నాన్ సాక్షరత జిల్లాగా గుర్తించారు. దీంతో అక్షర కృష్ణ కార్యక్రమంలో భాగస్వాములయ్యే వలంటీర్లకు ఎటువంటి వేతనం ఇవ్వరు. అక్షరాస్యతను పెంచేందుకు అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు అక్షర కృష్ణ ఏడీ ఎస్‌కే. సలీం తెలిపారు.




యోగా ఆవశ్యకతపై యువత ప్రదర్శన


సంప్రదాయ నృత్యంతో అలరించిన విద్యార్థినులు

సందడే.. సందడి

నృత్యాలు, ఆటపాటలతో అలరించిన చిన్నారులు

విజయవాడ : కృష్ణా నది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనంద ఆదివారం సందడిగా సాగింది. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పున్నమి ఘాట్ వద్ద ఆదివారం ఉదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో వచ్చి సందడి చేశారు. నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ, డ్రమ్స్ వాయిస్తూ ఆనందంగా గడిపారు. అతిథిగా జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని నేత్రదానంపై అవగాహన కల్పించే గోడపత్రికను ఆవిష్కరించారు. 'వీరు' స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. డూండీ సేవా సమితి ప్రతినిధులు సహకారం అందించారు. విద్యార్థులు కూచిపూడి, సినీ గీతాలకు నృత్యాలు చేశారు.


వివిధ వాద్యాలతో ఆకట్టుకొన్న బాలలు



TENTH Mathematics

ప్రతిభ

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x}+2$ ii) $5x^{1/3}+3$

iii) $4x^{-1}+\frac{1}{x^2}$ iv) $1+x^2+x^3+x^4+.....$

v) $\sqrt{-2}\,x^2+5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle = $\frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle = $\frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number = $\frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle =12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మొహసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మార్‌డోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతి వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?
1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యిలతో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)'గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్న ప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.


22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1-ఎ	6-ఎ	11-డి	16-ఎ	21-ఎ
2-బి	7-ఎ	12-ఎ	17-సి	22-డి
3-డి	8-బి	13-ఎ	18-సి	23-డి.
4-సి	9-సి	14-ఎ	19-డి	
5-బి	10-బి	15-సి	20-డి	

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకు ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయిరా బానో, ఇష్రత్ జహన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.



మాట్లాడుతున్న బలరాం.

బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేయాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: బ్రాహ్మణ సామాజిక వర్గ అభ్యున్నతి, సంక్షేమం కోసం సంఘీయులంతా కృషి చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పరపు బలరాం అన్నారు. ఆదివారం హనుమాన్‌పేటలో జరిగిన బ్రాహ్మణ వధూ, వరుల పరిచయ వేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బ్రాహ్మణ ఆచార వ్యవహారాలను సమాజం ఎప్పుడూ గమనిస్తూ ఉంటుందని ఈ విషయాన్ని సంఘీయులంతా గుర్తించి సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.ప్రభాకరరావు, టి.రామకృష్ణ, కాశీవిశ్వనాథం, మురళీకృష్ణ, కావూరి సూర్యనారాయణమూర్తి, గణపతి, సూర్యనాయణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చట్టం తెచ్చేందుకు పోరాటం

ప్రొద్దుటూరు (కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా రుణమాఫీ చట్టం తెచ్చేందుకు పోరాటం చేయడానికి 156 రైతు సంఘాలతో కలిసి పోరాటం చేయడానికి సంకల్పించామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు అన్నారు. ఆదివారం కంకిపాడు మండలంలో ప్రొద్దుటూరులోని జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేరుకు రుణమాఫీ చేశానని చెబుతున్నారే కానీ అది రైతులకు వడ్డీకి కూడా పనికి రాలేదన్నారు. నందిగామ ప్రాంతంలోని రైతులకు 9.5 కోట్లు బకాయిలుంటే వాటిని చెల్లిస్తానన్న దేవినేని ఉమా ఇప్పటి వరకు వారి ముఖం కూడా చూడలేదన్నారు. పంచదార, పత్తి, మాంసం వంటి వాటిని దిగుమతి చేసుకోవడంతో రాష్ట్రంలోని 29 పంచదార మిల్లులు మూత పడడంతోపాటు ఈ ప్రాంతంలోని రైతులను వీధిన పడేసినట్లేనన్నారు. వెంకయ్యనాయుడుకు పౌరసన్మానం జరిగితే ఇక్కడ డ్వాక్రా, రేషన్‌డీలర్లు, పాఠశాల విద్యార్థులను ఎండలో నిలబెట్టమేంటని ప్రశ్నించారు. కమ్యూనిస్టులంటే ప్రజల్లో చులకనభావం కలిగిన మాట వాస్తవమేనని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిస్టులను అనేక ప్రలోభాలకు గురిచేసి లోబరుచుకుంటున్నారన్నారు. అయినా కమ్యూనిస్టు అనేవాడు ఎటువంటి ప్రలోభాలకు గురికాకూడదని సూచించారు. వచ్చే నెల 17న కంచికచర్ల నుంచి 156 రైతు సంఘాలతో పాదయాత్ర చేపట్టి విజయవాడ సిద్ధార్థలో బహిరంగసభ నిర్వహించనున్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఆర్.రఘు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.హరిబాబు, డివిజన్ కార్యదర్శి కె.శివనాగేంద్రం, మండల కార్యదర్శి పంచకర్ల రంగారావు, చౌటుపల్లి రవి, టి.నరేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ కోతతో అరగంట పాటు వేచి ఉన్న నాయకులుతాము సమావేశం నిర్వహిస్తున్నామని తెలిసే అధికార పార్టీ అండదండలతో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ కోత విధించారని సీపీఎం నాయకులు విమర్శించారు.



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

హోరా హోరీ పోరులో సీబీపీదే స్మారక ట్రోఫీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: హోరా హోరీగా సాగిన తుది పోరులో సీబీపీ 'ఎ' జట్టు స్మారక ట్రోఫీని కైవసం చేసుకుంది. సిటీ బాస్కెట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో నిర్వహించిన పి.ఆదిబాబు, ఎ.నజీర్ స్మారక బాస్కెట్ బాల్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ ఫ్లడ్ లైట్ల కాంతుల్లో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఈ మ్యాచ్‌లో బంతిని ఒకరికి చిక్కకుండా మరొకరు వేగంగా బాస్కెట్‌లో వేసేందుకు ఇరు జట్ల క్రీడాకారులు తీవ్రంగా కృషి చేశారు. వేగవంతమైన డ్రిబ్లింగ్, పాసింగ్, పివోట్ షూట్లతో పాయింట్లు సాధించి స్కోర్ బోర్డును పరుగులెత్తిస్తూ ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య ఉత్సాహంగా సాగింది.

✦ లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగిన టోర్నీలో సీబీపీ 'ఎ', నూజివీడు-2, సీబీపీ 'సి', వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల, సీబీపీ 'బి', నూజివీడు-1, ఆంధ్రా లయోలా కళాశాల, పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్లు లీగ్ దశలో తొలి రెండు స్థానాల్లో నిలిచి నాకౌట్‌కు చేరుకున్నాయి. అనంతరం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో సీబీపీ 'ఎ' జట్టు 41-23 స్కోర్ తేడాతో సీబీపీ 'సి' జట్టుపై, నూజివీడు-2 జట్టు 37-24 స్కోర్ తేడాతో వీఆర్ సిద్ధార్థ జట్టుపై, సీబీపీ 'బి' జట్టు 43-28 స్కోర్ తేడాతో నూజివీడు-1 జట్టుపై, ఆంధ్రా లయోలా కళాశాల జట్టు 27-13 స్కోర్ తేడాతో పీవీపీ సిద్ధార్థ జట్టుపై విజయం సాధించాయి. సెమీ ఫైనల్స్‌లో ఆంధ్రా లయోలా జట్టు 60-35 స్కోర్ తేడాతో నూజివీడు-2 జట్టుపై, సీబీపీ 'ఎ' జట్టు 42-41 స్కోర్ తేడాతో సీబీపీ 'బి' జట్టుపై విజయం సాధించి ఫైనల్‌లో ప్రవేశించాయి. తృతీయ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో సీబీపీ 'బి' జట్టు 67-59 స్కోర్ తేడాతో నూజివీడు-2 జట్టుపై గెలుపొందింది. ఫైనల్ మ్యాచ్‌లో సీబీపీ 'ఎ' జట్టు 43-33 స్కోర్ తేడాతో ఆంధ్రా లయోలా కళాశాల జట్టుపై విజయం సాధించి స్మారక ట్రోఫీని కైవసం చేసుకుంది. టోర్నీలో ఆంధ్రా లయోలా కళాశాలకు చెందిన జి.వేణుగోపాల్‌రెడ్డి, ఉల్లాస్ ఉత్తమ క్రీడాకారులుగా ప్రత్యేక బహుమతులను సొంతం చేసుకున్నారు. ఆదివారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు బహూకరించారు. జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్షుడు జీఎస్‌సీబోసు, కార్యదర్శి బొబ్బిలి కొండలరావు, స్వర్గీయ పి.ఆదిబాబు సతీమణి సునీత అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో సిటీ బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి.ప్రేమకుమార్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వి.రాజ్‌కుమార్, ఎ.ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



శాప్ ఓఎస్‌డీ రామకృష్ణ నుంచి ట్రోఫీ అందుకున్న విజేత జట్టు

సుప్రీంకోర్టు న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న న్యాయవాదులు

విజయవాడ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణ 60వ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం న్యాయవాదులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్.వి రమణ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గోగుశెట్టి వెంకటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది కనకమేడల రవీంద్రకుమార్, ఏపీ అడ్వకేట్ జనరల్ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రసాయనిక పురుగు మందులు వాడకుండా సస్యరక్షణ

సేంద్రియ ఎరువులను వాడుతూ రైతుకు అందుబాటులో ఉన్న సహజ సస్యరక్షణ పద్ధతులను కూడా పాటిస్తేనే సేంద్రియ సాగులో సరైన దిగుబడులు సాధించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు తెలియజేశారు.

వేసవి దుక్కులు: వేసవిలో పొలాన్ని లోతుగా దున్నడం ద్వారా నేలలో వృద్ధి చెందే పురుగుల పెరుగుదలను కొంతవరకు నిరోధించవచ్చు. నిద్రావస్థలో ఉన్న పురుగును బయటపడేలా చేయడం ద్వారా పిట్టలకు ఆహారమయ్యేలా చేయవచ్చు. నేల భౌతిక పరిస్థితులను మార్చడం ద్వారా పంట దిగుబడిని అధికం చేయవచ్చు.

అంతరపంటలు: ఒకే పొలంలో రెండు లేదా మూడు పంటలను పండించడం ద్వారా ఏదేని కారణాల వల్ల ఒక పంట దిగుబడిలో రైతు పొందిన నష్టాన్ని రెండవ పంటలో తగ్గించుకోవచ్చు. జొన్న, కంది అంతరపంటలుగా సాగు చేసుకోవడం ద్వారా జొన్న పంట వెన్ను తొడిగే దశలో పక్షులను ఆకర్శిస్తుంది.

ఎర పంటలు: ముఖ్యమైన పంటకు దగ్గర లోనే పురుగులను ఆకట్టుకోవడానికి బంతి మొక్కలను ఎర పంటగా వేయడం ద్వారా కందిని ఆశించే శనగపచ్చ పురుగును అరికట్టవచ్చు. పురుగును ఆకర్షించడానికి బంతి పూల పంట ఉపయోగపడుతుంది.



చేనులో అమర్చిన పంగల కర్రలు

పంగల కర్రల ఏర్పాటు: పురుగులను తిని నాశనం చేయడంలో పక్షులను ముందుగా మనం చెప్పుకోవాలి. ఎకరాకు పది చొప్పున పక్షులు కూర్చునేందుకు పంగల కర్రలను నాటడం ద్వారా శనగపచ్చ పురుగు లార్వాలను తినేలా చేయవచ్చు. కొయ్య దుంగ కాని పంగల కొయ్యకు మట్టి పాత్రను కట్టి, నీటితో నింపి జొన్న గింజలు కలిపి పక్షులను ఆకట్టుకోవచ్చు.

పశువుల పేడ, మూత్రం వాడకం: పశువుల పేడ, మూత్రం మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా కొంత వరకు పురుగుల అభివృద్ధిని అరికట్టవచ్చు. ఈ మిశ్రమం చల్లినప్పుడు గుడ్లు పెట్టడానికి పురుగులు ఇష్టపడవు. ఈ మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా పురుగు పెరుగుదలను అరికట్టడం మాత్రమే కాకుండా నేలను సారవంతం చేసి పైరు ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ఆశించిన ఫలితాలు రావాలంటే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లాలి.

మిరప, వెల్లుల్లి మిశ్రమం వాడకం: మూడు లేదా నాలుగు కిలోల పచ్చి మిరపకాయలను బాగా దంచి 8 లీటర్ల నీళ్లలో కలపాలి. బాగా దంచిన 400-750 గ్రా. ఎల్లిగడ్డలను, 150-200 మి.లీ. కిరోసిన్‌లో వేసి కలపాలి. ఈ రెండింటిని ఒక రాత్రంతా నానబెట్టాలి. ఈ రెండింటిని కలిపిన మిశ్రమాన్ని కర్రతో కలిపి పల్చటి గుడ్డతో వడగట్టాలి. 50-100 గ్రాముల సబ్బు పొడిని మిరప, ఎల్లిగడ్డల ద్రావణంతో కలిపి సిద్ధం చేసుకోవాలి. దీనిని 50-80 లీటర్ల నీటితో కలిపి ఒక ఎకరా పంటపై చల్లడానికి వాడుకోవచ్చు.

–న్యూస్‌టుడే, పొదిలి

అపరాలలో పల్లాకు తెగులు నివారణ

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుందని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.చిట్టిబాబు, డాక్టర్ ఎం.సురేష్‌కుమార్ సూచించారు.

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్ల దోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.


నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు.



పల్లాకు తెగులు సోకిన పైరు

పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)



విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

తెలుపు స్వచ్ఛం... అందుకే ఇష్టం

విద్యార్థుల ప్రశ్నలకు ఉపరాష్ట్రపతి సమాధానాలు

విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పలు కళాశాలల విద్యార్థులు ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుతో ముఖాముఖిలో పాల్గొన్నారు. విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. స్వర్ణభారత్ ట్రస్టులో జరిగిన వైద్యశిబిరంలో ఆయన మాట్లాడారు.
– ఈనాడు, అమరావతి

ప్రశ్న: మీరు ఎప్పుడూ తెలుపు దుస్తుల్లోనే కనిపిస్తారు. ఎందుకు.?



వెంకయ్యనాయుడు: తెలుపు స్వచ్ఛమైనది. అందుకే నాకు చాలా ఇష్టమైనది. పార్లమెంట్ లోనూ నన్ను తాజాగా ఓ ప్రశ్న అడిగారు. ఉప రాష్ట్రపతి అయ్యాక మీ దుస్తులు మారతాయా అని, కానీ.. నా డ్రెస్సు మారదు.. అడ్రస్ మాత్రమే మారుతుంది, ఇదే తెలుపు దుస్తుల్లో ఉంటానని స్పష్టం చేశాను.

- స్వరూప

ప్రశ్న: మా అందరికీ మీరు స్ఫూర్తి, మరి మీ జీవితానికి ఎవరు స్ఫూర్తి?



వెంకయ్యనాయుడు: నాకు జీవితానికి ఓ మార్గం చూపించింది, సమాజం కోసం జీవించాలని నేర్పించింది.. రాష్ట్రీయ స్వయం సేవక్ ప్రచారకులుగా ఉన్న బోగాది దుర్గాప్రసాద్. ఆయన నాకు చిన్నప్పుడు సామాజిక స్పృహ కలిగించారు. సమాజానికి సేవ చేయాలనే భావన నాలో కలగడానికి కారణం.. నానాజీ దేశ్‌ముఖ్. ఆయన రాజకీయాలను వదిలిపెట్టి వెళ్లి చిత్రకూట్ ప్రాంతంలో ఐదొందల గ్రామాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలు నాలో స్ఫూర్తిని నింపాయి. అప్పుడే స్వర్ణ భారత్ ట్రస్ట్‌ను నెలకొల్పి గ్రామీణ భారతానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నాను. నా రోల్ మోడల్ సర్దార్ వల్లభాయ్‌పటేల్. నాలాగే రైతు కుటుంబంలో పుట్టారు. చాలా క్రమశిక్షణ కలిగిన ఉక్కు మనిషి. ఐపీఎస్, ఐఏఎస్‌లను దేశానికి వరంగా అందించిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్. చివరి వరకూ దేశం కోసం జీవించారు.

- స్వప్న

ప్రశ్న: మీ విజయవంతమైన జీవితానికి ఫార్ములా ఏంటి?



వెంకయ్యనాయుడు: జీవితానికి ఫార్ములా అంటూ ఏదీ ఉండదు. కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణతో మెలగడం ఒక్కటే విజయానికి దారి. నమ్మిన దాని కోసం నిలబడటం వల్లే ఈ స్థాయికి చేరుకోగలిగాను. మంచిగా బతకడం చాలా కష్టం. అదే చెడుగా జీవించడం చాలా తేలిక. నిజాన్ని చెబుతూ, ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడడం అనేది చాలా కష్టం. అలా అని ఆ మార్గం వదిలేస్తే.. విజయం దరి చేరదు. కష్టపడి పనిచేయడం, నిబద్ధత, క్రమశిక్షణ, నువ్వు చేసే పని.. మాత్రమే నిన్ను విజేతగా నిలబెడుతుంది.

- చరిత

ప్రశ్న: వ్యక్తిగత, రాజకీయ జీవితాన్ని మీరు ఎలా సమర్థంగా నిర్వహించగలుగుతున్నారు.?



వెంకయ్యనాయుడు: ప్రజా జీవితంలో కుటుంబ జీవితాన్ని కొంత త్యాగం చేయక తప్పదు. ప్రజలకు సేవ చేయడం, రాజకీయ నాయకుడిగా ఉండటం, పదవులకు న్యాయం చేయాలంటే వ్యక్తిగత జీవితాన్ని కొంత సర్దుకుపోవాల్సి ఉంటుంది. కుటుంబంతో కలిసి బయటకు వెళ్లడం, పిల్లలతో గడపడం వంటివి త్యాగం చేయాలి. కానీ రాజకీయంలో ఉన్నతమైన పదవిలో ఉంటే దానికి ఎక్కువ సమయం కేటాయించాల్సి ఉంటుంది. పదవికి వన్నె తేవాలనే సంకల్పంతో ఉంటే మానసికంగా సంతృప్తి ఉంటుంది. అలాకాకుండా.. కుటుంబంతో గడపలేకపోతున్నానని బాధపడితే రాజకీయంలో కొనసాగడం కష్టం. నా వరకూ నేను మొదటి నుంచి ఆర్ఎస్ఎస్, పార్టీ, సిద్ధాంతాల కోసం పనిచేయడంలోనే ఆనందం పొందుతుంటాను. ఈ రోజు చాలా మందిని కలుసుకున్నాను, వారికి సహకరించాను అనేది నాకు సంతృప్తిని ఇస్తుంది.

- సౌజన్య

ప్రశ్న: మీరు అన్ని విషయాలపై ఇంత పరిజ్ఞానం ఎలా సంపాదించారు?



వెంకయ్యనాయుడు: ఇతరుల అనుభవాల నుంచి తెలుసుకోవడం, పుస్తకాలను చదవడం వల్ల పరిజ్ఞానం వస్తుంది. నేను దేశవ్యాప్తంగా అన్ని వర్గాల వారితోనూ కలిసి మాట్లాడటం, తిరగడం చేసినప్పుడు వారి గురించి పూర్తిగా అవగాహన వస్తుంది. ఒకటి.. కష్టపడడం, రెండోది తెలుసుకోవాలనే తపన ఉంటే విజ్ఞానం సొంతమవుతుంది. నిరంతరం నేర్చుకోవాలనే తపన ఉండాలి.

- నిషిత

ప్రశ్న: విద్యావిధానంలో నైతిక విలువలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. పరిష్కారం ఏంటి?



వెంకయ్యనాయుడు: ప్రస్తుత విద్యావిధానంలో సమూలమైన మార్పులు రావాల్సిన అవసరం ఉంది. పురాతన భారతీయ విద్యావిధానం చాలా గొప్పది. మళ్లీ ఆ విద్యావిధానానికి మనం మళ్లాల్సి ఉంది. భారతీయ కుటుంబ వ్యవస్థ అనేది మనకు గొప్ప వరం లాంటిది. చాలా మంది అమెరికాకు వెళ్లి అక్కడ దిగిన ఫొటోలను పంపిస్తుంటారు. అనుబంధాలను పంచుకుంటే వచ్చే ఆనందం మరెందులోనూ లేదు. విద్య అనేది విజ్ఞానం సముపార్జించేది కావాలి. కానీ ఇప్పుడు ఉద్యోగం కోసం విద్య అనే పరిస్థితి వచ్చేసింది. ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులపై భారం పెరుగుతోంది. కొంత సమయం ఆడుకుని, మరికొంత సమయం కలిసి మెలసి గడిపేలా ఉండాలి. కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది.

- గాయత్రి

ముగిసిన ఉప రాష్ట్రపతి పర్యటన

ఆత్కూరు(ఉంగుటూరు), గన్నవరం, న్యూస్‌టుడే : కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడి రెండు రోజుల పర్యటన ముగిసింది. గుంటూరు జిల్లాలో శనివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న వెంకయ్యనాయుడు.. ఆదివారం ఉదయం కృష్ణా జిల్లా ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఉదయం 11 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని ప్రత్యేక విమానంలో చెన్నైకి బయలుదేరి వెళ్లారు. స్వర్ణభారత్ ట్రస్ట్‌లో వెంకయ్యనాయుడు ప్రారంభించిన మెగా వైద్య శిబిరంలో హైదరాబాద్ స్టార్ ఆసుపత్రి, విజయవాడ మణిపాల్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు పాల్గొని పలురకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను అందజేశారు. స్వర్ణభారత్ సేవలను రాష్ట్ర గవర్నర్ నరసింహన్ ప్రశంసించారు. శిక్షణ పొందుతున్న మహిళలు, యువతీయువకులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆత్కూరులో స్వర్ణభారత్ ట్రస్ట్ ఏర్పాటై ఏడాదిన్నరలో 14 ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆదివారం 410మందికి వైద్య సేవలు అందించారు. మరో 250 మంది కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 200 మందికి కళ్లజోళ్లను విజన్‌కేర్ ఆధ్వర్యంలో అందించనున్నట్లు స్వర్ణభారత్ ట్రస్ట్ విజయవాడ విభాగం ఛైర్మన్ మండవ ప్రభాకర్ వెల్లడించారు. శిబిరంలో 2డి ఎకో, ఎక్సరే, బీపీ, ఈసీజీ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. హృద్రోగ నిపుణులు డాక్టర్ గూడపాటి రమేష్, డాక్టర్ విజయచైతన్య, నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వి.రవికాంత్, కీళ్లు, మోకాళ్ల వ్యాధుల వైద్యులు డాక్టర్ ఎన్.జగదీష్, సాధారణ వ్యాధుల నిపుణులు డాక్టర్ కె.శ్రీరామ్, ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ వి.రామకృష్ణ, నొప్పుల నివారణ నిపుణులు డాక్టర్ అజయ్ తదితరులు హాజరై సేవలందించారు. స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో ఆంధ్రా బ్యాంక్, జీఎమ్ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ అంశాల్లో శిక్షణ పొందిన 120మంది యువతీ యువకులకు ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్ చేతులమీదుగా అర్హత పత్రాలను అందజేశారు. వీరిలో 105మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగ నియామకపత్రాలు అందజేసినట్లు ఆంధ్రా బ్యాంకు డైరెక్టర్ శివకుమార్ చెప్పారు. కార్యక్రమంలో మంత్రి నక్కా ఆనందబాబు, ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఎంపీ గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్, విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతమ్‌సవాంగ్, కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, స్వర్ణభారత్ ట్రస్ట్ కార్యదర్శి చుక్కపల్లి రామకృష్ణ ప్రసాద్, స్టార్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు. కాగా గన్నవరం విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, నక్కా ఆనంద్‌బాబు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్, డీజీపీ ఎన్. సాంబశివరావు, ప్రొటోకాల్ కార్యదర్శి ఎన్.శ్రీకాంత్, నిఘా విభాగం డీజీపీ బి.వెంకటేశ్వరరావు, నగర పోలీస్ కమిషనర్ గౌతమ్‌సవాంగ్, జిల్లా కలెక్టరు లక్ష్మీకాంతం, డీసీపీ క్రాంతి రాణా తదితరులు ఉన్నారు.



ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు వీడ్కోలు పలుకుతున్న మంత్రులు ఆనందబాబు, ఉమా, శ్రీనివాసరావు, గవర్నర్ నరసింహన్ తదితరులు

గృహ నిర్మాణాల ప్రగతిపై రోజూ సమీక్ష: కలెక్టరు

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: గృహ నిర్మాణాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, వీటిపై తాను రోజూ సమీక్షించనున్నట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో గృహ నిర్మాణ, వ్యవసాయ శాఖల అధికారులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో కలెక్టరు మాట్లాడారు. ఇప్పటికే గృహాలు మంజూరై, ఇంకా నిర్మాణాలను చేపట్టని లబ్ధిదారులకు అవగాహన కల్పించి, పనులను ప్రారంభించేలా చూడాలని కోరారు. వ్యవసాయ శాఖపై నిర్వహించిన సమీక్షలో ఇంకా వరి నాట్లు పూర్తి కాని ప్రాంతాల్లో సత్వరమే పూర్తయ్యేలా వ్యవసాయాధికారులు కృషి చేయాలన్నారు. కాల్వల చివరి భూములకు సాగునీటిని అందిస్తున్న క్రమంలో రైతులను అప్రమత్తం చేసి, నాట్లు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఇ-క్రాపు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ శరత్‌బాబు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు లక్ష్మీకాంతం

నాణ్యత పాటించకపోతే చర్యలు: ఏడీఆర్ఎం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: రైలు ప్రయాణికులకు సరఫరా చేసే ఆహారపదార్థాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవని విజయవాడ ఏడీఆర్ఎం వేణుగోపాలరావు రైల్వేస్టేషన్‌లో క్యాంటీన్, స్టాళ్ల నిర్వాహకులను హెచ్చరించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అన్ని ప్లాట్‌ఫారాల్లో మంచినీటి కుళాయిలను పరిశీలించి రోజూ నమూనాలను పరీక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు క్యాంటీన్లను పరిశీలించి ఆహారపదార్థాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో రైల్వే డివిజనల్ ఇంజినీర్ వరుణ్‌బాబు, చీఫ్ ఇంజనీర్ పి.ఆర్.సురేష్, సీనియర్ డీఈఎన్ ఎస్.సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంచినీటిని పరిశీలిస్తున్న ఏడీఆర్ఎం వేణుగోపాలరావు, ఇతర అధికారులు



కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది


– అబ్దుల్ కలాం

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం



సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న




ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1



2

అదిఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దేవరు?

a



b



c



ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: పార్థ



మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

- మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్నమాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!



టీచర్: రాము! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

– తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. 'ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: **ఒకే ప్రశ్న:** 5.62 గ్రాములు

చిలిపి ప్రశ్న: 'ముద్ర'

చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి

అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1

సమాజ చైతన్యంలో కళకారులది కీలకపాత్ర



నటరాజ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

గొడుగుపేట,న్యూస్‌టుడే: సమాజ చైతన్యంలో కళాకారులది కీలక పాత్ర అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని పరాసుపేట సువర్ణ కల్యాణ మండపంలో మచిలీపట్నం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 24వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు రంగస్థల కళాకారుల సంక్షేమసంఘ సేవలను కొనియాడారు. ప్రఖ్యాత చార్టెడ్ అకౌంటెంట్ కేతవరపు శివరామకుమార్ మాట్లాడుతూ కళాకారులు తమ హక్కుల సాధనకు సమష్టిగా కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ కళాకారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించినప్పుడే సమాజానికి సేవలు అందించగలుగుతారని అన్నారు. విశ్రాంత ఉద్యోగసంఘ అధ్యక్షుడు బి.సత్యనారాయణ సింగ్ నాటక ప్రాశస్త్యాన్ని వివరించారు. చలమలశెట్టి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో భవిష్య, శ్రవణం లక్ష్మీపతి, బెల్లంకొండ ఏడుకొండలు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా కైకలూరుకు చెందిన కళాకారుడు ప్రత్తిపాటి సునీల్‌బాబు చింతామణి నాటకంలో భవానీశంకర్ ఏకాపాత్రాభినయం చేసి సభికులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఒకటి నుంచి జిల్లా స్కూల్ గేమ్స్ క్రీడా జట్ల ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య (అండర్-14, 17) ఆధ్వర్యంలో వచ్చే నెల ఒకటి నుంచి రెండు రోజుల పాటు పలు క్రీడాంశాల్లో జిల్లా జట్లను ఎంపి చేస్తామని ఆ సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి కె.శకుంతల తెలిపారు. వచ్చే నెల ఒకటో తేదీన ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో అండర్-14, 17 బాలబాలికల త్రోబాల్, హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక, పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 2వ తేదీన ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో అండర్-14, 17 బాలబాలికల జట్లను ఎంపిక చేస్తామన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్హత ధ్రువపత్రంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పత్రంలో సంబంధిత ప్రాంతాల్లో ఉదయం 9 గంటలకు హాజరవ్వాలని సూచించారు.

వేదాద్రిలో పంటు ఏర్పాటు

వేదాద్రి(జగ్గయ్యపేట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని వేదాద్రిలో యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను కృష్ణా నదిలో నిమజ్జనం చేయడానికి ప్రత్యేకంగా పంటు ఏర్పాటు చేసినట్లు ఈవో శ్రీరామవరప్రసాద్ తెలిపారు. ఆదివారం నదిలో పంటుపై విగ్రహాల నిమజ్జనాన్ని పర్యవేక్షించారు.

నేటి నుంచి పశు వ్యాధుల నిర్ధరణపై శిక్షణ

గన్నవరం, న్యూస్‌టుడే : పశు వ్యాధులు, నిర్ధరణపై ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గన్నవరంలోని ఎన్టీఆర్ పశువైద్య కళాశాలలో రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ వి.వైకుంఠరావు తెలిపారు. స్థానిక కళాశాల పశు చికిత్స సముదాయ ప్రాంగణంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మానవుల్లో తరహాలో పశువుల్లోనూ అనేక రకాల వ్యాధులు సంభవిస్తున్నాయని చెప్పారు. జీర్ణకోశ, శ్వాస కోశ, గుండె జబ్బులు, మూత్రపిండాలు, కాలేయ వ్యాధులను నిర్ధారించే పరీక్షలపై పశువైద్యులు, పశువైద్య విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం బోర్డు సభ్యులు డాక్టర్ ప్రొఫెసర్ జగదీశ్వరరావు, ఎన్టీఆర్ పశువైద్య సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి సంయుక్త సంచాలకులు డాక్టర్ సూర్యకుమార్ కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు.

30న ఉద్యోగ మేళా

కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: జిల్లా ఉపాధి కార్యాలయం 'నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్' ద్వారా నిర్వహించే ఉద్యోగమేళాను ఈనెల 30న(బుధవారం) నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ పీవీ రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏజీఎస్ లిమిటెడ్ కంపెనీలో కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు(90)కు ఇంటర్ /డిగ్రీ ఉత్తీర్ణతతో కల్గిన అభ్యర్థులు ఈ నెల 28 నుంచి 30 వరకు తమ పేర్లను 'నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్' నమోదు చేసుకొని జాబ్‌సీకర్ ద్వారా లాగ్‌ఇన్ అయి సంబంధిత ఐడీ నంబరుతో నేరుగా 'మేళాకు రావాల్సి ఉంటుంది. ఆసక్తి, అర్హత అభ్యర్థులు కల్గిన తమ బయోడేటా, జిరాక్స్ కాపీలు, ఆధార్‌తో 30న ఉదయం 10.30 గంటలకు నేరుగా హాజరుకావాలన్నారు.

ట్రిపుల్ ఐటీలో స్వచ్ఛభారత్



పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

నూజివీడు, న్యూస్‌టుడే : నూజివీడు ట్రిపుల్‌ఐటీలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం అధికారి అక్కినేని సత్య శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రమదానం చేశారు. గత ఆరు ఆదివారాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. సంచాలకులు ఆచార్య వీరంకి వెంకటదాసు మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం పట్టు విడవకుండా విద్యార్థులు శ్రమదానం చేయడం అభినందనీయం అన్నారు. ఇతరులకు ఆదర్శప్రాయమని అన్నారు. పరిపాలనాధికారి రమాకాంత్ మాట్లాడుతూ. . ఇదే స్ఫూర్తితో స్వచ్ఛభారత్‌ను కొనసాగించాలని, తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. పీఆర్వో సురేష్‌బాబు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు

ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
దిల్లీ	9:05	ప్రతి రోజు
దిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
దిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

దుర్గగుడి విశేషాలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:
* ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 3 గంటలకు సుప్రభాత సేవ అనంతరం అమ్మవారికి వస్త్రాలంకృత సేవను రుత్వికులు నిర్వహిస్తారు. టిక్కెట్టు రుసుము రూ.25 వేలు చెల్లించిన ఆరుగురు భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు. వీరికి అమ్మవారి తొలి దర్శనం, ఆశీర్వచనం ఉంటుంది.
* దుర్గగుడి అంతరాలయంలో వేకువజామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే అనుమతిస్తారు.
* మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులకు శాంతి కళ్యాణం నిర్వహిస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు చేస్తారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా:** బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: **స్పెషల్ అభి'రుచి':** ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:**వసంతం**(డైలీ సీరియల్), 04-30: **ఢీ 10** (రిపీట్), 06-00: **శ్రీభాగవతం** (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్).

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతి చినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **ఆలీతో సరదాగా:** నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: **సినీవారం:** (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్

సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

* మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
* డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా.7:30)
* యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
* గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా.10:30)
* అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
* హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
* ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా.4:00, రా.9:00)
* ఆయుష్ (ఉ.9:30)
* లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
* అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
* విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
* హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)
* జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా.7:00)
* బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా.9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ష్రిమ్ప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – బనానా చీజ్ పొర్రిడ్జ్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – గ్రీన్ స్మూతీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – షెజ్వాన్ టోఫు పరోటా, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - ఆపిల్ స్వీట్ బూందీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - అవకాడో ఓట్స్ ఛాట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)** – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - పైనాపిల్ రసం, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, **మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్** – చిల్లి గార్లిక్ పొటాటోస్, **మ.2.30: చోటా షెఫ్** – ఎగ్ సలాడ్, **మ.3.30: అతిథి** – మీ ఇంటింటి నేస్తం, **మ.5.15: స్నాక్స్** - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

ఉదయం: 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

ఉదయం: 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

మద్దతు ధరకు పప్పు ధాన్యాలు కొనాల్సిందే

మంత్రి దేవినేని ఆదేశం


పెసల కొనుగోలుపై ఆరా తీస్తున్న మంత్రి ఉమా మహేశ్వరరావు


మైలవరం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా పండించిన పెసర, కంది వంటి పప్పుధాన్యాలకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు ఇచ్చి కొనాల్సిందేనని జలవనరులశాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశించారు. మైలవరం మార్కెట్ యార్డులో రైతులు ఆరబెడుతున్న పెసలను ఆదివారం ఆయన పరిశీలించారు. రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెసలకు మద్దతు ధర రూ.5 వేలకు పైగా ఉంటే వ్యాపారులు మాత్రం రూ.4500 లోపే కొనుగోలు చేస్తున్నారని రైతులు ఫిర్యాదు చేశారు. యార్డు సిబ్బంది ఇబ్బందులు పెడుతున్నారని వివరించారు. మద్దతు ధర ఇవ్వకపోతే రైతులకు గిట్టుబాటు కాదని తెలిపారు. రైతుల నుంచి వివరాలు సేకరించిన ఆయన వెంటనే వ్యవసాయ, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, సబ్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పప్పు ధాన్యాలు పండిస్తున్న విస్తీర్ణంపై ఆరా తీశారు. కొనుగోలు ఎలా ఉందని ప్రశ్నించారు. దళారులు, మధ్య వ్యాపారుల తీరు సక్రమంగా లేకుండా అధికారులు ఏం చేస్తున్నారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 11 వేలకు పైగా ఎకరాల్లో పెసర పంట పండితే మార్క్‌ఫెడ్ ఎందుకు కొనడం లేదని డీడీని ప్రశ్నించారు. పలువురు ట్రేడర్లు మాఫియాగా ఏర్పడి, రైతుల కష్టాన్ని దోచుకుంటుంటే ఏం చేస్తున్నారని అడిగారు. పంట వేసిన విస్తీర్ణం నుంచి సుమారు 35 వేల క్వింటాళ్ల దిగుబడులు వస్తాయని చెబుతున్నారని, ఆ దిగుబడులను ఆ మాత్రం కొనలేరా అని ప్రశ్నించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మద్దతు ధరకు కొనాలని పప్పుల మిల్లుల నిర్వాహకులు, ట్రేడర్లకు ఆదేశాలివ్వాలని ఆదేశించారు. మార్కెట్ యార్డులో పట్టాలివ్వలేదని, రైతుల్ని లోపల ఉండనివ్వడం లేదని చేసిన ఫిర్యాదులపై యార్డు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుల్ని సరిదిద్దకపోతే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. సమావేశంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ సాంబశివరావు, నాయకులు పాల్గొన్నారు.

7న చింతలపూడి ఎత్తిపోతలకు శంకుస్థాపన

మైలవరం, న్యూస్‌టుడే: జిల్లాకు గోదావరి జలాల తరలింపు నిమిత్తం నిర్మిస్తున్న చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు సెప్టెంబరు 7వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేస్తారని రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం మైలవరం మార్కెట్ యార్డులో ఆయన మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలం మద్దులపర్వ వద్ద ముఖ్యమంత్రి పైలాన్‌ను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. చింతలపూడి, గుడ్డిగూడెం రెండో దశ పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిలోనే పూర్తి చేసి గోదావరి జలాలను జిల్లాకు తేనున్నట్లు తెలిపారు. దాని ద్వారా జిల్లాలోని మైలవరం, తిరువూరు, నూజివీడు, గన్నవరం, నందిగామ నియోజకవర్గాలతో పాటు పశ్చిమ గోదావరి జిల్లాలోని మరో నాలుగు నియోజకవర్గాలకు సాగు నీరు అందుతుందని స్పష్టం చేశారు. మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు, 25 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని పేర్కొన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ప్రదర్శనలతో పశు సంపదకు ప్రోత్సాహం

ఒంగోలు జాతి ఎడ్ల పోటీలో వక్తలు


ఎడ్ల యజమానికి జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు

గ్రామీణ ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పోటీ ప్రదర్శనలతో ఒంగోలు జాతి పశు సంపదకు ప్రోత్సాహం ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు అన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడులోని కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి ఎడ్ల ప్రదర్శన పోటీలు ఆదివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు వ్యవసాయ విభాగంలో ప్రదర్శన పోటీలను ప్రారంభించి, రెండు పళ్ల విభాగంలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందించారు. ఈ నగదును గుంటూరు, కొత్తపేటకు చెందిన జి.ప్రసాద్‌బాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అనిల్‌చౌదరి (సిద్ధాంతి), తెదేపా నాయకులు జి.వెంకటేశ్వరరావు, వట్టిచెరుకూరు మండలం చమళ్లమూడికి చెందిన ఎం.మల్లేశ్వరరావు, ప్రత్తిపాడు వాసి కె.వెంకట్రామయ్య జ్ఞాపకార్థం కుమారుడు కె.సురేష్ బాబు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సి.శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు డి.భాగ్యారావు, తెదేపా మండల అధ్యక్షులు జి.శివరామప్రసాదు తదితరులు హాజరయ్యారు.

4 పళ్ల విభాగంలో కృష్ణా ప్రథమం

శనివారం రాత్రి 11 గంటలకు ముగిసిన నాలుగు పళ్ల విభాగం పోటీల్లో మొత్తం 15 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం, దావిపర్రు గ్రామానికి చెందిన బొందలపాటి కోటేశ్వరరావు ఎడ్ల జత ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానంలో సదా ఆంజనేయ గౌడ్ ఎడ్ల జత (సింగనామ్‌పల్లి గ్రామం, ప్యాపిలీ మండలం, కర్నూలు జిల్లా), మూడో స్థానంలో వట్టికాలు భార్గవ్ చౌదరి ఎడ్లజత (లింగాపురం గ్రామం, అమరావతి మండలం, గుంటూరు), నాలుగు మారెళ్ల మోక్షారెడ్డి ఎడ్లజత (వాసదేవాపురం గ్రామం, రాజుపాలెం మండలం, కడప), అయిదో స్థానంలో చిలకపాటి రాజీవ్ ఎడ్లజత (మెట్లపలి గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా) నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు.

6 పళ్ల విభాగంలో గుంటూరుకు మొదటి స్థానం

6 పళ్ల విభాగం పోటీలో మొత్తం 11 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవలూరు గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసరావు ఎడ్ల జత ప్రథమ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు పమిడి అంజయ్య చౌదరి, సొసైటీ అధ్యక్షులు కాకాని సురేష్ బాబు చెప్పారు. రెండో స్థానంలో తెలంగాణ రాష్ట్రం సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన సుంకి సురేంద్రరెడ్డి ఎడ్ల జత నిలిచింది. తృతీయ స్థానంలో మేకా కృష్ణమెహన్, వేమూరి మౌర్య చంద్ర ఎడ్లజత (ఘంటసాల, కృష్ణా), నాలుగో స్థానంలో చింతలపూడి రామారావు ఎడ్లజత (గొల్లపూడి గ్రామం, పర్చూరు మండలం, ప్రకాశం), అయిదో స్థానంలో మోజాల వెంకట దుర్గారావు ఎడ్ల జత (పెట్రువారిపాలెం గ్రామం, నర్సరావుపేట, గుంటూరు) నిలిచాయని నిర్వాహకులు వివరించారు.

సెపక్ తక్రా ఛాంపియన్ షిప్‌కు సర్వం సిద్ధం



ఇండోర్ స్టేడియంలో సాధన చేస్తున్న ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్ర క్రీడాకారులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే 5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ స్త్రీ, పురుషుల సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్‌కు సర్వం సిద్ధం చేశారు. స్థానిక డీఆర్ఆర్ ఎంసీ ఇండోర్ స్టేడియంలో ఛాంపియన్‌షిప్ నిర్వహణకు మూడు కోర్టులను ఏర్పాటు చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతమైన విజయవాడ నగరంలో తొలిసారిగా నిర్వహిస్తున్న దక్షిణ భారత సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్‌ను ఇండోర్ స్టేడియంలో మ్యాట్లపై నిర్వహించడం జరుగుతుందని ఛాంపియన్‌షిప్ కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి రమేష్ తెలిపారు. ఛాంపియన్‌షిప్‌లో దక్షిణ భారత దేశంలోని అయిదు రాష్ట్రాలతో పాటు రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన జట్లలో ఆదివారం నాటికి పలు జట్లు విచ్చేశాయి. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించే ఈ ఛాంపియన్‌షిప్ ప్రతి రోజూ ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటలకు సాగుతాయి. ఛాంపియన్‌షిప్‌లో తలపడే క్రీడాకారులు, క్రీడాధికారులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించారు. సోమవారం ఉదయం జరిగే ఛాంపియన్‌షిప్ ప్రారంభ సభకు రాష్ట్ర క్రీడా మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా, నగర మేయరు కోనేరు శ్రీధర్ అధ్యక్షులుగా పాల్గొనున్నారు.

చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు



మాట్లాడుతున్న డాక్టర్ పీవీ రామారావు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఆంధ్ర హాస్పిటల్‌లోని హార్ట్, బ్రెయిన్ ఇనిస్టిట్యూట్‌లో హీలింగ్ లిటిల్ హార్ట్స్, యుకే ఛారిటీ సౌజన్యంతో ఆదివారం నుంచి సెప్టెంబరు 9 వరకు చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు హాస్పిటల్ చీఫ్ ఆఫ్ చిల్డ్రన్స్ సర్వీసెస్, డైరెక్టర్ డాక్టర్ పీవీ రామారావు అన్నారు. ఆదివారం నగరంలోని ఎంజీ రోడ్డులోని ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు గుండె సంబంధిత వ్యాధులు, రంధ్రాలు పడటం, ఊపిరితిత్తుల్లోని రక్తనాళాలలో ఒత్తిడి అధికంగా ఉండడం, కొంత మందికి మూడు లేక నాలుగు సమస్యలతో బాధపడుతున్న క్లిష్టమైన వ్యాధులకు ఇంగ్లాండ్‌కు చెందిన ఏడుగురు వైద్యనిపుణుల బృందం హాజరై శస్త్రచికిత్సలు చేస్తారని వెల్లడించారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో వైద్యనిపుణుల బృందం హాజరయ్యారు.

సౌత్ జోన్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్‌కు రాష్ట్ర జట్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు విజయవాడలోని దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే 5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్లను ఆదివారం ఛాంపియన్‌షిప్ కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి రమేష్ వెల్లడించారు. స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో గత రెండు వారాలుగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం ఆదివారం ముగియడంతో తుది జట్టును ప్రకటించారు. రాష్ట్ర జట్లకు ఎంపికైన క్రీడాకారుల వివరాలు ఇలా ఉన్నాయి.

★ పురుషుల జట్టులో బి.రమేష్‌బాబు(కెప్టెన్, కర్నూలు), సి.అశోక్‌కుమార్, ఎస్‌కే మాలిక్ బాషా, సి.శివకుమార్, ఎం.అమృత్(కర్నూలు), ఎన్.మధు, ఎస్.అశోక్‌బాబు (ప్రకాశం), దినేష్, సతీష్, ప్రభు, పి.సుజన్ చౌదరి(కృష్ణా), సాయిదుర్గాప్రసాద్ (తూర్పుగోదావరి), సీహెచ్ సతీష్(పశ్చిమ గోదావరి), తారకేశ్వరరావు (శ్రీకాకుళం), లలిత్ కిషోర్ (చిత్తూరు)లు ఎంపికయ్యారు.

★ మహిళల జట్టులో యమున (కెప్టెన్, కృష్ణా), భవాని, రాజ్‌కుమారి, హసీనా, శ్రీవాణి (కృష్ణా), అపర్ణ, మల్లేశ్వరి, తులసి (కర్నూలు), షబానా, గౌసియా (గుంటూరు), ప్రశాంతి, ఝాన్సీ (శ్రీకాకుళం), మాధవి (నెల్లూరు), జోత్స్న (విశాఖపట్నం), సాత్విక (పశ్చిమ గోదావరి)లు ఎంపికయ్యారు.